

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 3 | మే | 2025 | పేజీలు : 20




# వరి రైతుల కంట కన్నీరు

రైతులను నిండా ముంచిన

అకాల వర్షం ఈదురుగాలులు

కౌలు రైతుల పరిస్థితి మరి దయనీయం

నేల వాలిన వరి పంటలను చూసి రోధిస్తున్న రైతులు

ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి

గణపురం రూరల్ మే 02 మేజర్ న్యూస్ సూర్య: అకాల వర్షాలు రైతాంగానికి అపార నష్టాన్ని మిగిల్చింది భారీ వర్షాలతో వరి రైతుల ఆశలు ఆవిరయ్యాయి. చేతికందే దశలో వరి పంట చేజారి పోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బుధవారం, గురువారాల్లో భారీ వర్షం పడటంతో రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. కోత సమయం లోనే భారీ వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయి. ఈదురు గాలులు భారీ వర్షానికి పూర్తిగా వరి పంటలు నేల వాలాయి. దీంతో పడిపోయిన పంటకు మొలకలు మిగతా 2లో..



# విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి

అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి కష్టంతో ఇష్టపడి చదవాలి

విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క



ములుగు, సూర్యప్రతినిధి మే 2 (మేజర్ న్యూస్): రాష్ట్రంలో విద్య వైద్యాన్ని అనుకున్న స్థాయిలో అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు విద్యతో పాటు సంస్కారం నేర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రతి వ్యక్తి అనుకున్న మిగతా 2లో..






2 లో

## దుర్గామాతగా శ్రీ భద్రకాళి అమ్మ వారు

## జిల్లాలో 63 మంది పోలీసు సిబ్బంది బదిలీ

ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె



4 లో






# పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలి

ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి

టీజీఎన్ పిడిసిఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

విద్యుత్ పునరుద్ధరణ పనుల పరిశీలన

యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్న పనులు

సంతృప్తి వ్యక్తం చేసిన సీఎండి

2 లో








## దుర్గామాతగా శ్రీ భద్రకాళి అమ్మ వారు



హనుమకొండ, మే 02, మేజర్ న్యూస్: శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ భద్రకాళి అమ్మ వారిని దుర్గామాతగా అలంకరించి సింహ వాహనం మీద ఊరేగించారు. సాయంకాలము గజ వాహ నం మీద శ్రీలక్ష్మీ మాతగా అలం కరించి ఊరేగించి దేవస్థాన ప్రాంగణంలో సుందరంగా నిర్మించిన కళ్యాణ మండపంలోకి శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ సుందర మూ ర్తులను వేం చేపు చేసి కళ్యాణోత్సవాన్ని అధికారులు, అర్చకుల ఆధ్వర్యం లో అర్చకుల పరస్పర సమన్వయంతో నిర్వహించడం ఒక దివ్యానుభూతిని కలిగించింది.

## వరి రైతుల కంట కన్నీరు



మొదటి పేజీ తరువాయి..

వచ్చే పరిస్థితి కనిపిస్తుంది. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. గణపురం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో అకాల వర్షం వల్ల భారీ నష్టం వాటిల్లింది మరో వారం రోజుల్లో వరి కోతలు ఊపందు కొనుండగా భారీ వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయి. ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి మరి దయనీయంగా ఉంది చేతికందే దశలో వరి పంట చేజారి పోయిందని రైతులు కంటతడి పెడుతూ రోధిస్తున్నారు. వర్షంతో వరి రైతులు పంట కోయడం కష్టమేనని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కనీసం పెట్టుబడి కూడా రాదని ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట చేతికి వస్తుందని ఆశతో ఉన్న రైతులకు నిరాశే ఎదురవుతుంది. ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



# విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి

మొదటి పేజీ తరువాయి..

లక్ష్యాలను ఛేదించడానికి కష్టంతో ఇష్టపడి విద్యను అభసించాలని అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ ఇంటర్మీడియట్, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడంతో గిరిజన విద్యార్థుల అభినందన సభ ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలోనే ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని, పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎనిమిదవ స్థానంలో నిలవడం సంతోషకరమైన విషయమైనప్పటికీ రానున్న పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలని కోరారు. ఉన్నత చదువులు చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందినప్పటికీ గిరిజన ప్రాంతాలలో నిరక్షరాస్యత రూపొందించి అక్షరాస్యత పెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు. పట్టుదలతో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రాష్ట్రంలో విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు సైతం తాము సాధించే విద్యను ఎంచుకోవాలని, ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారికి ప్రత్యేకంగా స్కాలర్షిప్ లు అందిస్తున్నామని వివరించారు. ఎంత





చదివినా విద్యార్థిని విద్యార్థులు ఆత్మగౌరవం, ఇతరులను గౌరవించడం నేర్చుకోవాలని, ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యని అభ్యసించాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తప్ప దారి పట్టకుండా ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యను అభ్యసించాలని, జిల్లాలో గిరిజన గిరిజన ప్రాంతాలలో విద్యను బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకునే ముందు పోతున్నామని తెలిపారు. చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదని దానికి నిదర్శనమే ప్రస్తుత మంత్రి సీతక్క డబుల్ పి హెచ్ డి చేయడం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జీవితంలో పదిమందికి ఉపయోగపడేలా ప్రతి విద్యార్థి పనిచేయాలని, తాను సైతం పేదరికం నుండే వచ్చి నేడు కలెక్టర్ గా కొనసాగుతున్నానని వివరించారు. రానున్న భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థులు నిలవాలని కోరారు. జిల్లాలోని తాడ్వాయి, జగ్గన్నపేట ఆశ్రమ జూనియర్ కళాశాలలో 22 మంది లెక్చరర్స్ కు గత మూడు సంవత్సరాల నుండి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న దృశ్య మంత్రి ప్రత్యేక చొరవ చూపి పెండింగ్ జీతాన్ని ఇప్పించినందుకు గాను కృతజ్ఞతగా మంత్రి సీతక్కను లెక్చరర్లు సన్మానించారు. అనంతరం జిల్లాలోని ఆశ్రమ పాఠశాల హాస్టల్ లలో విద్యనభ్యసించి 541 మార్కులు పొంది టాపర్లుగా నిలిచిన 12 విద్యార్థిని విద్యార్థులకు మంత్రి శాలువాతో సన్మానించారు. ఐటీడీఏ పరిధిలో డ్రైవర్ ఎంపవర్మెంట్ స్కీమ్ లో భాగంగా దరఖాస్తు చేసుకున్న 9 మంది గిరిజన యువతకు డ్రైవింగ్ ట్రైనింగ్ ఇచ్చి లైట్ మోటార్ వెహికల్ లెర్నింగ్ లైసెన్స్ మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, డిడి పోచం, ఎస్ఓ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలి

గణపురం మే 02 మేజర్ న్యూస్ సూర్య: గత బుధవారం భారీ వర్షం ఈదురుగాలుల వల్ల కూలిపోయిన విద్యుత్తు స్తంభాల పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని టీజీ ఎన్ పి డి సి ఎల్, సీ ఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన గణపురం మండలంలో యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. మండల కేంద్రంలో సుమారు 30కి పైగా విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో పాటు చెట్ల కొమ్మలు విద్యుత్ వైర్లపై పడి విద్యుత్ సరఫరా నిలిచిపోయిన విషయం తెలిసిందే దీంతో సీఎం డి తో పాటు జిల్లా ఉన్నతాధికారులు మండల కేంద్రంలో జరిగిన నష్టాన్ని





పరిశీలించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీజీమ్ ఓపి టు రాజుచౌహన్,జిమ్ ఓపి టు సురేందర్ ,సూపరిండెంటింగ్ ఇంజనీర్ బి.మల్సూర్ నాయక్, డి ఈ ఓపి భూపాలపల్లి, సి పాపి రెడ్డి,డి ఈ టి టి వెంకటేశమ్, సిహెచ్ . సంపత్ రెడ్డి డి ఈ టి సీఎండీ, డి నాగరాజు, ఏ డి ఈ ఓపి భూపాలపల్లి వి రాజు, ఏ ఏ ఈ ఓపి రేగొండ, వెంకటరమణ, ఏ ఇ ఓపెన్ గణపురం సురేష్, భూపాలపల్లి విశ్వాసరెడ్డి, ఏఈ ఓపెన్ భూపాలపల్లి సింబంది తదితరులున్నారు.



## బుద్ధారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

గణపురం రూరల్ మే 02మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని బుద్దారం గ్రామంలో భాగ్యలక్ష్మి గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో ఐకేపీ పీపీసీ సెంటర్ ను మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగపెల్లి భాస్కర్ వివో అధ్యక్షులు బిక్కినేని రజితలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం నారాయణ సీసీ ఇంకెషావలి బాబా సభ్యులు బియ్యాల కవిత. అల్లెపు మంజుల. మల్లెవెని పుష్పలిల. వివో ఏ పద్మ.విజేందర్. రైతులు పాల్గొన్నారు.

## గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎఫ్.ఏ.సి ప్రిన్సిపాల్‌గా చందా రమణకర్



గీసుగొండ మే2 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎఫ్ఏసి ప్రిన్సిపాల్గా చందా రమణకర్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.కళాశాల పురోగతికి తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు.కాగా ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపాల్ అశోక్ రావు ఇటీవల పదవీవిరమణ పొందిన విషయం తెలిసిందే.

## ఆగమ్మ కుటుంబానికి చేయూత



గణపురం రూరల్ మే 02 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో అంగడి బజార్ ఎస్సీ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బోట్ల ఆగమ్మ కుటుంబ సభ్యులైన బొట్ల సతీష్ బోట్ల సుధాకర్ బోట్ల అనసూయ లకు అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంజపెల్లి రవికుమార్ మల్యాల రవి రొంటాల నరేష్ గడ్డం సంతోష్ పోతుగల శంకర్ లు పాల్గొన్నారు.


## కులగనన నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుంది

### మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షులు దీపక్ పటేల్



గణపురం రూరల్ మే 02 మేజర్ న్యూస్ సూర్య: కులగనన నిర్వహించడం చరి త్రలో నిలిచిపోతుందని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు దీపక్ పటేల్అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో సంవత్సరాల కలను నిజం చేసి భారతదేశ వ్యాప్తంగా కులగనన చేయడం శుభపరిణామమని అన్నారు. బీసీ లు ఇకనైనా ఆర్థికంగా, రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో గండు రమేష్ పటేల్ జంగిలి శ్రీనివాస్ పటేల్ బోట్ల శ్రీనివాస్ పటేల్ మండల మున్నూరుకాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి కాడెద్దు మృతి



నెల్లికుదురు మే 2 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని దుర్గ భవాని తండా శివారు పీణ్యా తండా కి చెందిన భూక్య రవిఅనే రైతు యొక్క దుక్కిటేద్దు విద్యుత్ షాక్ తగిలి శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. ఎద్దు సుమారు 75 వేల విలువ చేస్తుందని, వాటితోనే జీవనాధారంగా బతుకుతున్న మా కుటుంబానికి తీరని లోటు ఏర్పడిందని కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరారు. నాయకులు ఇస్లావత్ హనుమంతు, గుగులోతు వెంకన్న, దేవోజి బాధితులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం వారు మాట్లాడుతూ కరెంటు తీగల కారణంగా పశువులు మృత్యువాత పడుతున్నాయని ప్రభుత్వ స్పందించి, ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకొని బాధితులకు నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు.



## రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాల ను ఏర్పాటు చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ జిల్లా ప్రతినిధి ,మే 0 3, మేజర్ న్యూస్ సూర్య: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(పాక్స్) ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్తగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కొత్తగా రెవెన్యూ మండలాల ప్రాతిపదికగా రైతు పరపతి సేవల కోసం పిఏసిఎస్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఇదే సంఘాల ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఆత్మకూరు మండలం పెంచికలపేట, పెద్దాపూర్, శాయంపేట మండలంలో శాయంపేట, ధర్మసాగర్ మండలం ధర్మసాగర్, కమలాపూర్ మండలం కమలాపూర్, కాజీపేట మండలం కాజీపేట దర్గా, హసన్పర్తి మండలం వంగపహాడ్ ఏరియాలలో రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. భవిష్యత్తులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో కామన్ సర్వీస్ సెంటర్లు, జన ఔషధీ కేంద్రాలు, పెట్రోల్ బంకులు, రైతులకు ఉపయోగపడే విధంగా గిడ్డంగులు ఏర్పాటు చేయాలని తెలిపారు.సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, నాబార్డ్ అధికారి చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సీఈఓ నజీర్ సుల్తాన్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దు

### ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

మల్హర్, మే 02 మేజర్ న్యూస్ సూర్య : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తాలు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని భూపాలపల్లి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ భూపాలపల్లి జిల్లా మల్హర్రావు మండల కేంద్రమైన తాడిచర్ల లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా





రైతులతో కొనుగోలుకు సంబంధించి ముఖాముఖి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్లను ట్యాబ్ ఎంట్రీలను తక్షణమే పూర్తి చేయాలని అన్నారు. అకాల వర్షాలు వస్తున్నాయని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువ లేకుండా తక్షణమే కేటాయించిన బిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు గురిచే యవద్దని అకాల వర్షాలు వస్తున్నందున కొలుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని ఆయన తెలిపారు. కొనుగోలు జరిగిన తదుపరి రైతులకు బాధ్యత లేదని కొనుగోలు కేంద్రాలు ఇన్ చార్జీలు పూర్తి బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ శ్రీనాథ్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మండల తహసీల్దార్ కె రవి కుమార్, రైతులు పాల్గొన్నారు.

# మే 5 నుంచి 20 వరకు జిల్లాకు

# ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ



**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి**

**భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి**

**నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు**

**అర్హుల కు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి**

**భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు , ఇందిరమ్మ ఇండ్ల, నీట్ పరీక్ష నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 2,మేజర్ న్యూస్ (సూర్య): భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, స్థానిక సంస్థల, రెవెన్యూ, అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె . వీరబ్రహ్మాచారి లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు.గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేదలైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు.నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు.600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు గజాల లోపు కట్టేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి కే రామ కృష్ణారావు మాట్లాడుతూ, భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు.మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని , 72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పున:రావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు.ఈ వీడియో సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఒ లు కృష్ణవేణి, గణేష్ జెడ్ పి సి.ఈ.ఓ పురుషోత్తం, ఎ.డి. సర్వే ల్యాండ్ అధికారి ఎ.నరసింహమూర్తి, హౌసింగ్ పీడీ రాజయ్య, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ ముఖేష్, డీఈఓ ఆఫీస్ ఏడి రాజేశ్వర్, తహసీల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 63 మంది పోలీసు సిబ్బంది బదిలీ

**ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 02 మేజర్ న్యూస్: సాధారణ బదిలీల్లో భాగంగా 63 మంది పోలీసు సిబ్బందినీ బదిలీ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో పోలీసు స్టేషన్లో ఐదు సంవత్సరాలు పనిచేసిన సిబ్బందికి స్థానచలనం కల్పించారు. పోలీసు స్టేషన్లలో ఖాళీలను సిబ్బందికి తెలుపుతూ, సీనియారిటీ ప్రకారం పోలీసు స్టేషన్లను కేటాయించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన బదిలీల్లో మొత్తం 63 మంది బదిరి కాగా 52 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, ఏడుగురు మహిళా కానిస్టేబుళ్ళు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, ఇద్దరు (అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు) ఉన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, జిల్లా పోలీసు కార్యాలయ ఏవో వసీం ఫర్హాన, ఎస్ బి ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, డిపిఓ సూపరింటెండెంట్ వంశీ, ఎస్ఐ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శివరాం రెడ్డి, సీసీ ఫసియోద్దీన్ పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

**రైతులు ఆందోళన చెందవద్దు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

మహదేవపూర్, మే 02, మేజర్ సూర్య న్యూస్: తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎర్ర చెరువు సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి పరిశీలించి రైతులతో మాట్లాడారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కేంద్రాల్లో ఉన్న ధాన్య రవాణా చేసేందుకు అవసరమైన లారీలను ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు.





వ్యవసాయ శాఖ, సహకార శాఖల అధికారుల సమావేశం తో పనిచేసే అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతుల పంట వివరాలను నమోదు నివేదిక అందించాలని పేర్కొన్నారు. తడిసిన ధాన్యం వివరాలను పంట నష్ట వివరాలను ప్రభుత్వానికి అందించి నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, డి ఎం రాములు, సహకార శాఖ అధికారి వాలియా నాయక్, తహసిల్దార్ ప్రహల్లాద రాథోడ్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు....

# జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు గా ఒక మండలాన్ని ఎంపిక చేయాలి

**రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి**

**సమస్యలకు సంబంధించిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించాలి**

**వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడి**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 02 మేజర్ న్యూస్: మే 5 నుండి 20 వరకు జిల్లాలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం డా బిర్ అంబేద్కర్ సచివాలయం నుండి సీఎస్ రామకృష్ణా రావు, ఇతర శాఖల ఉన్నతాధికారులతో కలిసి రెవెన్యూ సదస్సులు, ఇందిరమ్మ ఇండ్లు, నీట్ పరీక్ష నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మే నెలాఖరు వరకు భూ సమస్యలు పరిష్కారానికి వచ్చిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలన్నారు.నీట్ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.






అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలన్నారు. భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 5 నుంచి మే 20వ తేదీ వరకు పైలెట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లాలలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని ఆ మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకో వాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12,759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా జరిగే రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడతలో 700 కోట్ల నిధులు రానున్నాయని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి.కిరణ్ ఖరే,రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకి లాల్, ఆర్డిఓ రవి తదితరులు పాల్గొన్నారు.

## మిస్ వరల్డ్ బృందం సందర్శనకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలి

**14న యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ను సందర్శించనున్న సుందరీమణులు.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు, సూర్యప్రతినిధి మే 2 (మేజర్ న్యూస్): ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈనెల 14వ తేదీన ములుగు జిల్లా పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులును ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హైదరాబాద్ లో నిర్వహించే మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14వ తేదీన రామప్ప సందర్శన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శభరిష్, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సంబంధిత అధికారులతో సందర్శన ఏర్పాట్లు, భద్రత, పర్యటన ప్రాంతాల వద్ద ఏర్పాట్లు, తదితర అంశాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ షోబోట్ ప్రతినిధులు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు సందర్శించే ప్రదేశాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుండి రామప్ప హరిత కాకతీయ హోటల్ కి చేరుకుంటారని, అక్కడ వారికి స్వాగతం కార్యక్రమం ఉంటుందన్నారు. వారి రాక సందర్భంగా పోలీస్ భద్రత పటిష్టంగా ఉండాలని అన్నారు. హరిత కాకతీయ నుండి రామప్ప





దేవాలయానికి చేరుకుని దైవ దర్శనం చేసుకుంటారని, ఆలయం వద్ద బ్యారికేడ్ల ఏర్పాటు చేయాలని, ఆలయ విశిష్టతను తెలియజేసేందుకు గైడ్ అందుబాటులో ఉండాలన్నారు. అక్కడ ఫోటో షూట్, వాహనాల పార్కింగ్, పారిశుద్ధ్య నిర్వహణ, తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధి , పోలీస్, పర్యాటక, ఇతర అధికారులతో చర్చించారు. యునెస్కో గుర్తింపు పొందిన దేవాలయం సందర్శన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, డిన్నర్ అనంతరం హైదరాబాద్ కు బయలుదేరుతారని అన్నారు. మే 8వ తేది నుండి 17 వరకు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదేశించారు. మంగపేట మండల మల్లూరు గ్రామం లోని శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో మే 8వ తేది నుండి 17 వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై అధికారుల తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ మే 8వ తేది నుండి 17 వరకు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, పారిశుద్ధ్యం, త్రాగునీటి ఏర్పాటు చేయాలని, పార్కింగ్ స్థలాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం కొనసాగాలన్నారు. లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించా లని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డిఎస్ పి రవీందర్, సంబంధిత శాఖల అధికారులు, మండల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

**నీట్ పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు**

# సకాలంలో చేరుకోవాలి

**అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు పెన్నులు, పెన్సిళ్లు తీసుకురావద్దు**

**పరీక్షా కేంద్రంలోనే అభ్యర్థులకు పెన్నులు అందజేత**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య**



హనుమకొండ సూర్య ప్రతి నిధి ,మే 0 2, మేజర్ న్యూస సూర్య: ఈ నెల 4వ తేదీ ఆదివారం నీట్ పరీక్ష జరగనుందని, పరీక్ష కేంద్రం లోనికి అభ్యర్థులను ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అనుమతి స్తారని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలి పారు. నీట్ పరీక్షకు సంబం ధించి పరీక్ష రాసే అభ్యర్థుల కు కలెక్టర్ పలు సూచనలు చేశారు. నీట్ పరీక్ష నిర్వహణకు హనుమకొండ జిల్లా పరిధిలో 10 పరీక్షా కేంద్రాలు, వరంగల్ పరిధిలో 1పరీక్షా కేంద్రాన్ని కేటాయించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలోనికి అభ్యర్థులు ప్రవేశించేందుకు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు అనుమతిస్తారని పేర్కొన్నారు. నియమిత సమయం దాటిన తర్వాత విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రంలోనికి అనుమతి లేనందున అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష గదికి వెళ్లే ముందు బయోమెట్రిక్ అటెండెన్స్, రిజిస్ట్రేషన్, తనిఖీ ప్రక్రియ ఉంటుంది కాబట్టి మధ్యాహ్నం1:30 లోగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పని సరిగా అడ్మిట్ కార్డులో ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మరొక పోస్ట్ కార్డు సైజు ఫోటోను అడ్మిట్ కార్డుకు అతికించాలని అన్నారు. అదనంగా మరొక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను వెంట తెచ్చుకోవాలన్నారు. అప్డేటెడ్ ఆధార్ కార్డును తీసుకు రావాలన్నారు. లేటెస్ట్ ఫోటోతో కూడిన ఐడి ప్రూఫ్ ను అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి తీసుకురావాలన్నారు. దివ్యాంగులు ధ్రువీకరించిన సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు పెన్నులు పెన్సిళ్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రంలోని అభ్యర్థులకు పెన్నులను అందజేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ వంటివి అనుమతించబడవని పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నీట్ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేసినట్లు కలెక్టర్ ప్రావీణ్య వెల్లడించారు.

## ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి





జనగామ అర్బన్, మే 02 ,మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జనగామ సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో విద్యానిలయ జైత్రయాత్ర




గీసుగొండ మే 2 మేజర్ న్యూస్ (సూర్య): పదోతరగతి 2025 పరీక్ష ఫలితాలలో రెడ్డిపాలెంలోని విద్యానిలయ హై స్కూల్ జైత్రయాత్ర కొనసాగించిందని కరస్పాండెంట్ కవిత తెలిపారు.100% ఉత్తీర్ణతతో పాటు మండలంలో టాప్ మార్కులు సాదించినట్లు పేర్కొన్నారు. 600 మార్కులకు అశ్విత్ 565,జెస్సికా 560,నందిని 555,మధు దీప్తి 545,అభిరామ్ 544 టాప్ మార్కులు సాధించినట్లు తెలిపారు.అలాగే 20 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారాని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కవిత, ప్రిన్సిపల్ హరిత, డైరెక్టర్ కోటిరెడ్డి అభినందించారు.2

## ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

**పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం అందించాలి**

**మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి**



గణపురం రూరల్,మే 02 మేజర్ న్యూస్ సూర్య:ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం అందించాలని మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూషరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మిల్లర్లు రైతులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు అకాల వర్షం కారణంగా మండలంలో వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, పంట చేతికచ్చే సమయానికి రైతులపై పకృతి విలయతాండవం చేసిందని, రెండు రోజులుగా కురిసిన వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం ఈ పరిస్థితులను విపత్తుగా పరిగణలోకి తీసుకొని నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలన్నారు జిల్లా అధికారులు, జిల్లా మంత్రి చొరవ తీసుకుని రైతులను ఆదుకోవాలని అన్నారు.

## శివాలయం అభివృద్ధికి 1.5 లక్షల విరాళం అందించిన రష్మిత రెడ్డి



స్టేషన్ ఘనపూర్, మే02,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ పోలీసు స్టేషన్ లో గతంలో పోలీసు కానిస్టేబుల్ గా పని చేసిన రఘునాయకుల రవి ప్రసాద్ రెడ్డి కూతురు రష్మిత రెడ్డి స్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండ గ్రామంలోని శివాలయం అభివృద్ధికి 1 లక్ష 50 వేల రూపాయలు విరాళం అందించారు.ఆ డబ్బులకు సంబంధించిన చెక్కును రవిప్రసాద్ రెడ్డి దంపతులు ఆలయ కమిటీ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కుమారస్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గోన్నారు.

# భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి, సి.ఎస్**

ములుగు, సూర్యప్రతినిధి మే 2 (మేజర్ న్యూస్): భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, నీట్ యు.జి. ప్రవేశ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని, భవిష్యత్తులో జరిగే రాష్ట్ర వ్యాప్త రెవెన్యూ సదస్సులలో ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు.అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన







నిరుపేదలకు కేటాయించాలని, ఇందిరమ్మ కమిటీల నుంచి వచ్చిన లబ్ధిదారుల జాబితాను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చెక్ లిస్ట్ రూపొందించుకొని అర్హులైన తుది జాబితాను తయారు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక లబ్దిదారులకు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న ఇళ్లకు ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాలని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతి రోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించి గ్రౌండ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద వార్తాపత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజౌాడర్ లు జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు క్రింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు.జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి దరఖాస్తుదారుల సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్. తెలిపారు. నీట్ యూ.జి. ప్రవేశ పరీక్షలపై సి.ఎస్. మాట్లాడుతూ, గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు పున:రావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. సాధా బైనామా దరఖాస్తులు కాకుండా వచ్చిన 273 దరఖాస్తులలో సర్వే నెంబర్, విస్తీర్ణం తప్పు దరఖాస్తులు అధికంగా ఉన్నాయని, వీటిలో ఇప్పటి వరకు 203 దరఖాస్తుల స్క్రూటిని పూర్తయిందని అన్నారు. అసైన్డ్ భూములు సమస్యలు 441 వచ్చాయని కలెక్టర్ తెలిపారు. వెంకటాపూర్ మండలంలో 03 బృందాలతో 18 మంది ఎంక్వైరీ ఆఫీసర్స్ తో భూ సర్వే కు ప్రణాళిక సిద్ధం చేశామని, 20 రోజుల వ్యవధిలో సర్వే చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతుల నుంచి సానుకూలంగా స్పందన వస్తుందని అన్నారు. ఈ వీడియో సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, హౌసింగ్, సర్వే అండ్ ల్యాండ్ రికారడ్స్ అధికారులు , తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ప్రారంభం

వరంగల్ లీగల్: 2మే మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆద్వర్యంలో జ్యోతిర్లింగాల నగర్ లో యూనివర్సల్ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ను హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ కె పట్టాభిరామారావు శుక్రవారం ప్రారంభించారు. ఇటీవల రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో మీడియేషన్ సెంటర్ల ప్రారంభానికి గాను కమ్యూనిటీ మధ్యవర్తిత్వ వాలంటీర్లకు మూడు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించిన విషయం విధితమే. మీడియేషన్ సెంటర్ ను ప్రారంభించిన అనంతరం ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతు సమాజంలోని వ్యక్తులు, సమూహాల మధ్య ఏర్పడే వివాదాలను కమ్యూనిటీ మధ్యవర్తిత్వం ద్వారా శాంతియుతంగా పరిష్కరించగలిగితే సత్ఫలితాలు ఉంటాయని, అన్ని కేసులు కోర్టుకు రాకుండా సత్వరంగా పరిష్కరించడమే మధ్యవర్తిత్వ విధానమని అభిప్రాయపడ్డారు. ప్రశాంతమైన సమాజ స్థాపనకు కమ్యూనిటీ పెద్దలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రటరీ క్షమాదేశ్ పాండే కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ఎస్సై పి శ్రీకాంత్, ఆ ప్రాంత కమ్యూనిటీ మధ్యవర్తిత్వ వాలంటీర్లు, కాలనీ




వాసులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మే 5 నుంచి 20 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహణ

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి

### నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు

### అర్హుల కు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి



జనగామ అర్బన్, మే 0 2 మేజర్ న్యూస్ సూర్య: భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఒదిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హల్ నుంచి డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే



కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు. గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు.ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు.600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు గజాల లోపు కట్టేలా చూడాలని అన్నారు.పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. వీడియో సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, ఆర్డీ ఓ లు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలి

### గిరిజనుల అభివృద్ధి కోసం

### ఐటిడిఏ అధికారులు కృషి చేయాలి: మంత్రి దనసరి సీతక్క

ములుగు, సూర్య ప్రతినిధి మే 2 (మేజర్ న్యూస్): అధికారులు ఎంత పని చేసిన వారి చేసిన పనిలో తృప్తి ఉంటే చాలని, కోట్లాది రూపాయలు సంపాదించిన తృప్తికి మించిన ఆస్తి ఏమీ లేదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. ఐటీడీఏలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు గిరిజన గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి ఆయా గ్రామాల ప్రజల సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలిపాలని మంత్రి సీతక్క సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా అధ్యక్షతన ఐటీడీఏలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ పాల్గొనగా సమావేశంలో సీతక్క మాట్లాడుతూ లోని ఐటీడీఏ లోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గిరిజన అభివృద్ధి తోడ్పడాలని, గిరిజనుల అభివృద్ధి కోసం చేపట్టిన పనులను నిరంతరం సమీక్ష చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, ఇంజనీరింగ్ శాఖ అధికారులు నిరంతరం గ్రామాలలో పర్యటించాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేస్తూ గిరిజన జీవనశైలిలో మార్పు తీసుకురావాలని కోరారు. తెలిసి తెలియని విషయాలు ఎన్నో ఉంటాయని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసినప్పుడే అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. అధికారులు ఎక్కడ పని చేసిన తమ ఇంటి వద్దనే పనిచేస్తున్నామని ఆలోచనతో ముందుకు సాగాలని, మంచి పనులు చేసినప్పుడే ప్రజల మన్ననలు పొందుతారని అన్నారు. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చలికి వణుకుతూ ఉన్నప్పుడే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని, ఏజెన్సీ గ్రామాల ప్రజలు అన్ని తట్టుకునే శక్తి ఉన్న కారణంగానే కరోనా లాంటి భయంకరమైన వ్యాధి గిరిజన గ్రామాల ప్రజలకు శోక లేదని తెలిపారు. కోట్ల రూపాయలు సంపాదించిన ఏమి ఉండదని, తృప్తికి మించిన ఆస్తి లేదని అన్నారు. ప్రజల మనల్ని పొందిన అధికారులకు ప్రజలు ఎప్పుడు అండగా ఉంటారని అన్నారు. రాను న్న రోజులలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పాలక మండలి సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని సూచించారు. ఇప్పటి నుండే ఐటీడీఏ పరిధిలోని ఆరు జిల్లాలో చేపట్టిన పనుల వివరాలను సేకరించి పొందుపరచాలని సీతక్క తెలిపారు. ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, డిడి పోచం, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, పాల్గొన్నారు.

# తొర్రూర్ లో ఎం ఎస్ బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ను ప్రారంభించిన ఝాన్సీ రెడ్డి



తొర్రూర్ మే 2 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక పట్టణ కేంద్రంలో, కాంటాయపాలెం రోడ్డులోని ఎంఎస్ బాక్స్ క్రికెట్ గ్రౌండ్ , మహమ్మద్ హుదూద్ , సాబీర్ మాతిన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా,ప్రారంభోత్సవ కార్యక్రమానికి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. శుక్రవారం ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.యువత శారీరకం గా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు చాలా అవసరమని. చదువుతోపాటు క్రీడలు కూడా సగభాగం కావాలని ఆమె అన్నారు. క్రీడల మూలంగా మానసిక ఉల్లాసం, శరీర దారుఢ్యత, ఆరోగ్యవంతమైన జీవితం కలిగి ఉంటుందన్నారు. క్రీడల ద్వారా కేవలం ఆరోగ్యం మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే నైపుణ్యాలు కూడా పెంపొందుతాయని ఆమె పేర్కొన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో ఈ క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటుతో స్థానిక యువతకు క్రీడల పరంగా ఒక మంచి వేదిక లభించిందని యువత తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఇది



ఉపయోగపడాలని ఆమె ఆకాంక్షించారు. గ్రామీణ స్థాయిలో కూడా క్రీడలకు



ప్రోత్సాహం కల్పించడం భవిష్యత్తులో ఈ తరహా మరిన్ని క్రీడా వేదికలు ఏర్పాటు చేయడమే కాకుండా, యువతకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు మేము కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి, పిఎస్ సిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గంజి విజయ్ పాల్ రెడ్డి, తొర్రూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, గంజి ప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదు

### జీవితంలో పది మందికి ఉపయోగపడేలా ప్రతి విద్యార్థి పని చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, మే 0 2, మేజర్ న్యూస్ సూర్య: చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదని జీవితంలో పదిమందికి ఉపయోగపడేలా ప్రతి విద్యార్థి పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఇంటర్మీడియట్ ఫలితాల్లో వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వివిధ సంక్షేమ వసతి గృహాల్లోని పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 45 మంది విద్యార్థులకు, అదేవి



ధంగా ఇంటర్మీడియట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 20 మంది విద్యార్థులకు జిల్లా కలెక్టరేట్లో బుధవారం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు.వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులలో పరీక్షల పట్ల భయం పారద్రోలి ప్రోత్సహించుటకు గాను ప్రత్యేకంగా రూపొందించిన స్ఫూర్తి కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దావత్ ఇస్తానని చెప్పిన క్రమంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి వారితో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా జరిగిన విజయోత్సవ అభినందన సభలో కలెక్టర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలసి కేక్ కట్ చేసిన అనంతరం విద్యా ర్థులను జ్ఞాపికలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ టాపర్లు, వారి తల్లిదండ్రులు అసాధారణమైన ప్రతిభ కనబడుచుటకు కష్టపడి సాధించిన లక్ష్యం, అనుభవాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులునిరం తర నైపు ణ్యం, వ్యక్తిత్వ



వికాసంతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రభుత్వం తరపున అందించ వలసిన సాయం తప్పకుండా అందిస్తామని పిల్లల తల్లి దండ్రులు పిల్లలకు ప్రోత్సహిస్తూ వాళ్లను ఉన్నత శిఖరాలకు చేరుకొనుటకు ప్రోత్సహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పిల్లలకు భవిష్యత్తులో తీసుకోవలసిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకొనుటకు జిల్లాలో రిటైర్డ్ హెడ్మాస్టర్లు, అపార అనుభవం కలిగిన వారితో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించినందున 10వ తరగతి ఉత్తీర్ణత లో గతంలో కంటే మెరుగైన ఫలితాలు తీసుకు రాగలిగామని అన్నారు. చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదని, జీవితంలో పదిమందికి ఉపయోగపడేలా ప్రతి విద్యార్థి పనిచేయాలని అన్నారు. రానున్న భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థులు నిలవాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్వో విజయలక్ష్మి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి డిఇఓ జ్ఞానేశ్వర్, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి వివిధ సంక్షేమ శాఖల అధికారులు విద్యార్థుల , తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలి

### టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 02 మేజర్ న్యూస్:ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక అధికారులను ఆదేశించారు.శుక్రవారం క్యాంప్ కార్యాలయం నుండి స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ, మండల ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల విచారణ ప్రత్యేక అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హులైన కుటుంబాలకు న్యాయం జరగేలా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా నిజంగా అవసరమైన ఇండ్లు లేని పేద కుటుంబాలకు ఇండ్లు ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. గ్రామ, వార్డు స్థాయిలో అర్హులైన దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించి, వారిని ఎంపిక చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకోకూడదని, సాంకేతిక పరిజ్ఞానంతో విచారణ చేయడం జరుగుతుందని, ఏదేని అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు తక్షణమే నిర్మాణం చేపట్టేలా అవగహన కల్పించాలని అన్నారు.విడతల వారిగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ విచారణ ప్రత్యేక అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ దేశాల సుందరీమణుల సందర్శనకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలి

### ఈ నెల 14న చారిత్రక వేయిస్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ ను సందర్శించనున్న సుందరీమణులు

### హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 02, మేజర్ న్యూస్ సూర్య: ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈనెల 14వ తేదీన వరంగల్ పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.






ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద తెలిపారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హైదరాబాద్ లో నిర్వహించే మిస్ వరల్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14వ తేదీన వరంగల్ సందర్శన నేపథ్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఇతర అధికారులతో సందర్శన ఏర్పాట్లు, భద్రత, పర్యటన ప్రాంతాల వద్ద ఏర్పాట్లు, తదితర అంశాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ షోబోట్ ప్రతినిధులు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు సందర్శించే ప్రదేశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ జిల్లా పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుండి హనుమకొండ హరిత కాకతీయ హోటల్ కి చేరుకుంటారని, అక్కడ వారికి స్వాగతం, బతుకమ్మ ఆట పాట కార్యక్రమం ఉంటుందన్నారు. వారి రాక సందర్భంగా పోలీస్ భద్రత పటిష్టంగా ఉండాలని అన్నారు. హరిత కాకతీయ నుండి వేయి స్థంబాల దేవాలయానికి చేరుకుని దైవ దర్శనం చేసుకుంటారని, ఆలయం వద్ద బ్యారికేడ్ల ఏర్పాటు చేయాలని, ఆలయ విశిష్టతను తెలియజేసేందుకు గైడ్ అందుబాటులో ఉండాలన్నారు. అక్కడ ఫోటో షూట్, వాహనాల పార్కింగ్, పారిశుద్ధ్య నిర్వహణ, తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధి , పోలీస్, పర్యాటక, ఇతర అధికారులతో చర్చించారు. చారిత్రక వేయి స్థంభాల దేవాలయం సందర్శన అనంతరం ఫోర్ట్ వరంగల్ ను సందర్శిస్తారని పేర్కొన్నారు. ఆ తదుపరి హరిత కాకతీయ కు చేరుకుని డిన్నర్ అనంతరం హైదరాబాద్ కు బయలుదేరుతారని తెలిపారు. సమావేశంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఈస్ట్ జోన్ డీసీపి అంకిత్ కుమార్, ఏఎస్పీ మనన్ భట్, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, పర్యాటకశాఖ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మే 5 నుంచి 20 నుండి మండలంలో

# రెవెన్యూ సదస్సులు నిర్వహణ




**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి**

**భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి**

**నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు**

**అర్హుల కు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి**

**భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు , ఇందిరమ్మ ఇండ్ల, నీట్ పరీక్ష నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి**

వరంగల్, మే 2, మేజర్ న్యూస్ సూర్య: భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు.గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు.నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు.ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు.600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు గజాల లోపు కట్టేలా చూడాలని అన్నారు.పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్




శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ₹ప్రధాన కార్యదర్శి కే రామ కృష్ణారావు మాట్లాడుతూ భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని , 72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పునరావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. వీడియో సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, హోసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, డీఈఓ జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్య పాల్ రెడ్డి,, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక దృఢత్వం పెంపొందుతుంది

### పరకాల ఎ సి పి సతీష్ బాబు

దామెర:సూర్య(మేజర్ న్యూస్)క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తూౌదని పరకాల ఏసీపీ సతీష్ బాబుఅన్నారు. శుక్రవారం దామెర మండల కేంద్రంలో దామెర ప్రెస్ క్లబ్ మరియు దామెర పోలీస్ శాఖ నిర్వహించిన క్రీడా కార్యక్రమాన్ని పరకాల ఏసిపి సతీష్ బాబు ప్రారంభించారు.ఎంతో అట్టహాసంగ ప్రారంభమైన ఈ క్రికెట్ లో ప్రెస్ క్లబ్ మరియు పోలీస్ శాఖ ఎంతో ఉత్సాహంతో క్రికెట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పోటీలో దామెరపోలీస్ శాఖ దామెర ప్రెస్ క్లబ్ పై గెలుపొందారు.ఈ సందర్భంగా ఏసీపి ప్రెస్ మిత్రులకు రోడ్డు సేఫ్టీ ని ఉద్దేశించి హెల్మెట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంతో పాటు మానవ సంబంధాలను పెంపొందిస్థాయని తెలిపారు. గ్రామాలలోయువత క్రీడలపై మక్కువ పెంచుకొని క్రీడల్లో రాణించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైని ఐపిఎస్ అధికారి మనన్ బట్,శాయంపేట సిఐ రంజిత్ రావు, దామెర ఎస్ ఐ కొంక అశోక్, శాయంపేట ఎస్ఐ పరమేశ్వర్ తో పాటు దామెరపోలీస్ సిబ్బంది,పత్రికా మిత్రులు పెంటరవి, మన్నెం ఇంద్రారెడ్డి, ఆలేటి ప్రవీణ్,దాసి రాజ్ కుమార్,ఎదుల్ల విజేందర్ రెడ్డి, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భద్రకాళి అమ్మవారు, భద్రేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవం



## పట్టు వస్త్రాలు సమర్పించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నగర మేయర్ గుండు సుధారాణి



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే,02, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ భద్రకాళి దేవస్థానంలో భద్రకాళి అమ్మవారు, భద్రేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవం శుక్రవారం రాత్రి కన్నుల పండుగగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భద్రకాళి అమ్మవారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. కళ్యాణ వేడుకను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకున్నారు. భద్రకాళి, భద్రేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవం పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి పట్టు వస్త్రాలను సమర్పించారు. కళ్యాణ మహోత్సవాన్ని భక్తులతో కలిసి వారు తిలకించారు. వేద పండితులు అందించిన తీర్థప్రసాదాలను స్వీకరించారు. భద్రకాళి దేవస్థానంలో భద్రకాళి అమ్మ వారి కళ్యాణోత్సవంలో పుర ప్రముఖులతో పాటు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



దామెర సూర్య(మేజర్ న్యూస్): బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసర్ విజయ్ చందర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకులు, పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్భారతీయ జనతా పార్టీ దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్లో తీసుకున్న సంచలనాత్మకమైన నిర్ణయాన్ని హర్షిస్తూ భారత ప్రధాని గౌరవనీయులు నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం దామెర మండల కేంద్రంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు పొడాల మధుకర్, నియోజకవర్గ కో కన్వీనర్ మదారపు రతన్ కుమార్, మండలప్రధాన కార్యదర్శి గన్నుసతీష్, దళిత మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గంకిడి బుచ్చిరెడ్డి,బి జె వై ఎం జిల్లా కోశాధికారి సూరచందర్, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు పెంచల జగన్,మండల నాయకులు మెరుగు శ్రీనివాస్,బిల్లారమణా రెడ్డి,చిలువేరు చంద్రకిరణ్,గండు ముఖేష్,సండేసారి సంతోష్ బాబు,కన్నె కొమురయ్య,బత్తుల సుమంత్,మాదారపు సాంబయ్య,నూకల రాజయ్య,శక్తి కేంద్ర ఇన్ ఛార్జ్ ఎక్కలదేవి రమేష్,పెరుక శ్రీనివాస్, కొట్టే రాజు,బూత్ అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్,బస్వోజ్ రమేష్,చెక్క సతీష్, మంద మనోజ్,పిండి మహేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయుల బృందం

### ప్రోత్సహిస్తేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు మండల విద్యాధికారి రామ్మోహన్ రావు



నర్సింహులపేట మే 2సూర్య మేజర్ న్యూస్: తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహిస్తేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్థారని మండల విద్యాధికారి రామ్మోహన్ రావు అన్నారు.శుక్రవారం మండలకేద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను మేమెంటో,శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని సుశిక్షితులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటారని అన్నారు. నాణ్యమైన భోజనం ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు పొందవచ్చునని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధిక మార్కులు సాధించిన ఆనంద్ మరియు కళ్యాణి విద్యార్థులకు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శంకర్ నాయక్ ఒక్కక్కరికి 500ల రూపాయల నగదును అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెన్నం వెంకట్ రెడ్డి,వడ్లకొండ వీరేందర్ తదితరులు పాల్గున్నారు.

## ఇంటర్ టాపర్ విద్యార్థులను ను సన్మానించిన కలెక్టర్

రాయపర్తి,మే 2(మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాయపర్తి గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో జి అశ్విత 1000 మార్కులకు గాను 981 మార్కులు సాధించి వరంగల్ జిల్లా లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అధిక మార్కులు సాధించింది.కళాశాల టాపర్ గా నిలిచింది.ఈ సందర్భంగా శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జి అశ్వితను కలెక్టర్ సత్య శారద శాలువాతో సత్కరించి మెమెంటోను బహూకరించారు. గురుకులాలలో ప్రవేటు కళాశాలలకు దీటుగా విద్యాబోధన అందించి ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ సత్య శారద భోజనం చేశారు.కళాశాల టాపర్గా నిలిచిన జి అశ్విత కు కలెక్టర్ చేత సన్మానం పొందడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి,కళాశాల ప్రిన్సిపాల్ సరిత,వైస్ ప్రిన్సిపాల్ లీలా అధ్యాపకులు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం



### రైతులు ఆందోళన చెందవద్దు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

మహదేవపూర్, మే 02, మేజర్ సూర్య న్యూస్: తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎర్ర చెరువు సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి పరిశీలించి రైతులతో మాట్లాడారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కేంద్రాల్లో ఉన్న ధాన్య రవాణా చేసేందుకు అవసరమైన లారీలను ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. వ్యవసాయ శాఖ, సహకార శాఖల అధికారుల సమావేశం తో పనిచేసే అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతుల పంట వివరాలను నమోదు నివేదిక అందించాలని పేర్కొన్నారు. తడిసిన ధాన్యం వివరాలను పంట నష్ట వివరాలను ప్రభుత్వానికి అందించి నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, డి ఎం



రాములు, సహకార శాఖ అధికారి వాలియా నాయక్, తహసిల్దార్ ప్రహల్లాద రాథోడ్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీకి క్షీరాభిషేకం

### బిజెపి నాయకుల భారీ ర్యాలీ

### కుల గణన చేసే ధైర్యం ఒక బీజేపీకే సాధ్యం

### కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కాళి ప్రసాద్ రావు

పరకాల, మే 02, మేజర్ న్యూస్ సూర్య: కులగణన చేసే ధైర్యం ఒక బిజెపి ప్రభుత్వానికి ఉందని పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళి ప్రసాద్ రావు అన్నారు. శుక్రవారం పరకాల బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో కుల గణనను కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో పరకాల పట్టణంలో బిజెపి నాయకులు పరకాల అమరవీరుల దామం నుండి బస్టాండ్ కూడలి వరకు డప్పు చప్పులతో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ కూడాలి వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా పరకాల బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళి ప్రసాద్ రావు, డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ కుల గణన పోరాటం నిన్న మొన్నటి





పోరాటం మాత్రమే కాదు. ఈ పోరాటం అనేక దశాబ్దాలుగా నడిచిందని,1960 దశకం నుండే ఈ పోరాటం మొదలై నేటికీ కొనసాగుతూ వచ్చిందని తెలిపారు. మొదటి నుండి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడూ కుల గణనకు అనుకూలంగా వ్యవహరించ లేదని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం, కుల గణనకు ఒక విధాన వైఖరిని తీసుకొని, ఆమేరకు సుప్రీంకోర్టులో, సెప్టెంబరు 2021లో అఫిడవిట్ దాఖలు చేశారని తెలిపారు. మన ప్రధాని నరేంద్ర మోడీ కులగనన కు కట్టుబడి ఉన్నారని కులగణలో అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా ప్రణాళికలు తయారు చేస్తున్నారని తెలిపారు. అలాంటి గట్స్ ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ తోపాటు బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని అదేవిధంగా స్థానిక ఎన్నికలలో సైతం బిజెపి పటిష్టమవుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో పరకాల రూరల్ అధ్యక్షులు రాజ్ కుమార్ ,నడికుడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్, ఆర్.బి జయంత్ లాల్, మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, మాజీ చైర్మన్ రాజభద్రయ్య, బిజెపి నాయకులు కుక్కల విజయ్, సంఘ పురుషోత్తం, మార్త బిక్షపతి ,బాసాని సోమరాజు, వెనిశెట్టి శారద ,భాస్కరాచారి, ఆకుల రాంబాబు, కోడల లింగమూర్తి, కానుగుల గోపీనాథ్, పావు శెట్టి శ్రీనివాస్, ముత్యాల దేవేందర్, మెంతులు సురేష్, సారంగ నరేష్, ఆకుల రాజేందర్, సంఘు నరేష్, పాలకుర్తి ప్రతాప్, సాదా మధుకర్, రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



### పర్వతగిరి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

## కొవ్వొత్తుల ర్యాలీ



పర్వతగిరి (ఏప్రిల్ 2) సూర్య న్యూస్: పర్వతగిరి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పర్వతగిరి బస్టాండ్ నుండి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.పెహల్గాం ఉగ్రవాదుల దాడి చర్యలో అమరులైన భారతీయ యాత్రికులకు నివాళులర్పిస్తూ కొవ్వొత్తుల శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వరంగల్ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు దారంపూర్ణ చందర్ తెలిపారు. వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పర్వతగిరి మండలంలోని పలు గ్రామాల నుండి ఆర్యవైశ్య మిత్రులు చేరుకొని ఈ కార్యక్రమాన్ని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సంఘం పరపతి సంఘ కార్యదర్శి చందా శ్రీనివాస్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజర్ దుబ్బా విజయ్ కుమార్ పర్వతగిరి గ్రామ పట్టణ గౌరవ అధ్యక్షులు దారం రామచందర్ మరియు పర్వతగిరి గ్రామ మాజీ అధ్యక్షులు దుబ్బ రాజేశ్వర్ వెంకటేశ్వర్లు మరియు పోగల విజయకుమార్ పోగల పూర్ణచందర్ ఆకుల సత్యనారాయణ కొత్త రవితేజ దారం చంద్రశేఖర్ దారం సోమనాదం దుబ్బ సత్యనారాయణ దొడ్డ లక్ష్మీనారాయణ ఈగ శ్రీనివాస్ ధర్మిని సంతోష్ దొడ్డ వెంకన్న దొడ్డ అఖిల్ దొడ్డ శ్రీధర్ చీదర గణేష్ కొత్త సాయి తదితరులు పాల్గొన్నారు.

### కాకతీయ మండల

### సమైక్య నూతన కమిటీ ఎన్నిక



భూపాలపల్లి రూరల్ మే 02 2 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి కాకతీయ మండల సమైక్య నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు .మండల కార్యవర్గ ఎన్నికలు మాజీ మండల సమైక్య కార్యదర్శి కోటగిరి తిరుమల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు మండల అధ్యక్షురాలుగా తోట శోభ .కార్యదర్శిగా కమలాపూర్ వివో కుర విజయ. కోశాధికారిగా మొరంచపల్లె వివో రాజ్యం సరిత. కొంపెల్లి వివో రాధాకృష్ణ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామక్య సంఘాల అధ్యక్షురాలు, ఎస్సారెస్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురం మండలంలో

## పిచ్చికుక్క సైరవిహారం

### 15 మంది కి గాయాలు

వెంకటాపురం నూగూరు, మే 2 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం అప్పాల వారి వీధిలో శుక్రవారం ఉదయం పిచ్చి కుక్క స్త్వర విహారం చేసి అదే వీధిలో నడిచి వెళుతున్న 15 మందిని కరవడం జరిగింది దీంతో ప్రజలు కర్రలతో కొట్టి కుక్కను హత మార్చారు . పిచ్చికుక్క దాడిలో గాయపడిన వారిని వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే ప్రాథమిక చికిత్స అనంతరం ఏటూరునా గారం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లడం జరిగింది . ఊర కుక్కల బారి నుండి తమను కాపాడాలని ప్రజలు గ్రామపంచాయతీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి, మే 2(మేజర్ న్యూస్ సూర్య):మండలంలోని గట్టికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చెవ్వ కాశినాథం కుమార్తె నిశ్చితార్థ వేడుకలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారికి ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమాలలో మాజీ రైతుబంధు మండల అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు, వర్ధణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి,ఎనగందుల మురళి,ఎండీ నాయిమ్,మాజీ మండల మహిళా అధ్యక్షురాలు ఊగా మునిత తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణనపై కేంద్ర క్యాబినెట్ ఆమోదం

### తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షులు డర్ర దామోదర్



వెంకటాపురం నూగూరు మే 2 సూర్య మేజర్ న్యూస్: బీసీ కులగణనపై కేంద్ర క్యాబినెట్ ఆమోదంతెలిపినందుకుగాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన వాడ బలిజ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షులుడర్ర దామోదర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణనపై అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వం దృష్టికి పంపించగా కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణనపై తక్షణమే నిర్ణయం తీసుకుని క్యాబినెట్ లో చర్చించి క్యాబినెట్ ఆమోదం తెలుపడం పట్ల హర్షం వ్యక్తం చేసిన వాడ బలిజలు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి కి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి, తెలంగాణ రాష్ట్ర ఎంపీ లకి తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం తరపునప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించండి

**మంత్రి సీతక్కకు మెమొరాండం అందజేసిన ములుగు జిల్లా జేఏసీ సభ్యులు**



వెంకటాపూర్(రామప్ప) మే 2 మేజర్ న్యూస్ సూర్య: ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై రాష్ట్ర శాఖ పిలుపుమేరకు 57 సమస్యల పరిష్కారానికి, ప్రజా ప్రతినిధులకు మెమొరాండం సమర్పించడం లో భాగంగా ములుగు శాసనసభ్యులు మరియు పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారికి ఉద్యోగుల, గజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల మరియు పెన్షనర్ల, వర్కర్స్ సమస్యల పై మెమోరాండం సమర్పించడం జరిగింది.ఉద్యోగుల పెండింగ్ బిల్స్, పెండింగ్ 5 డిఎ లు, పీ ఆర్ సి , హెల్త్ కార్డులు, సిపిఎస్ రద్దు, పెన్షనర్ల బకాయిలు, ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యూలరైజ్ మొదలగు 57 సమస్యలను (టీ జీ ఈఎ సి) చైర్మన్ పోలు రాజు, జేఏసీ సభ్యులు మంత్రి కి వివరించి ఈ సమస్యలను ముఖ్యమంత్రితో చర్చించి అన్ని రకాల ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని వారికి విన్నవించడం జరిగింది. ముఖ్యంగా సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను ప్రవేశపెట్టాలని మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా హామీలను నిలబెట్టుకోవాలని వారినీ కోరడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, సమస్యలపై ప్రభుత్వానికి తెలియజేస్తాననీఅన్నారు.ఈ కార్యక్రమంలో(ఖీఎఉఒఅఇ) లో ఉన్నటువంటి 25 సంఘాల ప్రతినిధులు కార్యవర్గ సభ్యులుశ్రీ పోలు రాజు, టిజిఇజేఏసీ చైర్మన్ మరియు టీఎన్జీవో ములుగు జిల్లా అధ్యక్షులు, మహమ్మద్ సర్వర్ అహ్మద్, ఖీఖీ అధ్యక్షులు, ఎస్ ముకుంద రెడ్డి, ట్ఖఖీ తెలంగాణ అధ్యక్షులు, జి ఆదిరెడ్డి, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు, కే శ్రీరంగం, ట్ఖఖీ జనరల్ సెక్రెటరీ, అన్నవరం రవికాంత్, ఇఖి అసోసియేషన్ అధ్యక్షులు, మహమ్మద్ మక్బుల్ పాషా, తెలంగాణ మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు, బి. అప్పలనాయుడు, టీజీవో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ, గుగులోతు రమేష్ ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల అధ్యక్షులు, ఎనగందుల సునీత అంగన్వాడి టీచర్ల సంఘం అధ్యక్షురాలు, రేగా నరేంద్ర కుమార్, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి, పిట్టల రవి, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు, మేడి చైతన్య టీఎన్జీవోస్ ప్రధాన కార్యదర్శి, ఇ.సదయ్య, ఇంజనీర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, సిహెచ్ భాస్కర్ రెడ్డి, సమగ్ర శిక్షా ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు, ఎం. మధు, ట్ఖఖీఖీఖి రాష్ట్ర కార్యదర్శి,, ఈ ఓదెమ్మ, వసతి గృహ అధికారుల కార్యవర్గ సభ్యులు, వి ఉదయ్ కుమార్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ, పి చంద్రశేఖర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టిఎన్జీవోస్, పి. శ్రీవాణి, జాయింట్ సెక్రెటరీ , ఎం. పరం సింగ్ పబ్లిసిటీ సెక్రటరీ, టి దిలీప్ కుమార్ కార్యవర్గ సభ్యులు టిఎన్జీవోస్, గుణ తేజస్విని దేవి, జాయింట్ సెక్రెటరీ టీఎన్జీవోస్ మహిళా విభాగం, ఎం. రాజేందర్, లక్ష్మీకాంతమ్మ, ఎం.లత, ఏ. సుగుణ మొదలగు వారు ఉన్నారు.

## కుల గణన చారిత్రాత్మక నిర్ణయం

చిట్యాల, మే 2 మేజర్ న్యూస్: దేశ వ్యాప్త కుల గణన చారిత్రాత్మక నిర్ణయం అని బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రధాని చిత్రపటానికి పాలా భిషేకం చేశారు ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రివర్గం దేశవ్యాప్త కులగనణ చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల దేశం లోని బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి బీసీలు ప్రధానమంత్రి నరేంద్ర






మోడీ కి రుణ పడి ఉన్నారని అన్నారు. ప్రతి ఒక్క బిసి రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో ఎదగాలని ఈ నిర్ణయం తీసుకోవడం ద్వారా దేశ ప్రజలందరికి ఉపయోగ పడుతుందన్నారు. భారతీయ జనతా పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం పాటు పడే పార్టీ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య, బీజేపీ సీనియర్ నాయకులు చెక్క నర్సయ్య గుండ సురేష్, గజనాల రవీందర్, ఓదెల శ్రీహరి, నల్ల శ్రీనివాస్ రెడ్డి, మైదం శ్రీకాంత్, అనుప మహేష్, వల్లల ప్రవీణ్, కేంసారపు ప్రభాకర్, రావుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## నాణ్యమైన విద్యతో పాటుగా నాణ్యమైన సౌకర్యాలు అందేదిప్రభుత్వ పాఠశాలల్లోనే
## మండల విద్యాశాఖ అధికారి రాందాస్
## ఏకరూప దుస్తులను పంపిణీ చేసిన ఎంఈఓ....



నెల్లికుదురుమే 2 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటుగా నాణ్యమైన సౌకర్యాలు కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుతాయనిమండల విద్యాశాఖ అధికారి రాందాస్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలోమండల విద్యాశాఖ అధికారి రాందాస్ చేతుల మీదుగా పాఠశాలలకు ఏకరూప దుస్తులక్లాత్ ను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు పంపిఇబ్బందులకు గురి కావద్దని,విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అందిస్తూ నాణ్యమైన విద్య అందించే ప్రభుత్వ పాఠశాలలకే విద్యార్థులను పంపాలని అన్నారు.ఈ కార్యక్రమంలోవివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,మండల ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ సుధాకర్,కంప్యూటర్ ఆపరేటర్ హెచ్ ఉపేందర్,సీఆర్పీలు కవిత,జేకవిత, వీరస్వామి,భాస్కరరావు,ఐఆర్పి యాకయ్య, మెసెంజర్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి బాలుడు మృతి



భీమదేవరపల్లి, మే 02(మేజర్ న్యూస్ సూర్య):నీటి సంపులో పడి బాలుడు మృతి చెందిన విషాద ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం సాయినగర్ గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కూన రాకేష్, రవళి దంపతులకు ఒక కుమార్తె, కుమారుడు ఆర్యన్ (11 నెలలు) ఉన్నారు. శుక్రవారం ఉదయం రాకేష్ వ్యవసాయ పనుల నిమిత్తం బావి వద్దకు వెళ్లగా, రవళి వంట పనిలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో వారి కొడుకు ఆర్యన్ ఇంటి ముందు అరుగు మీద ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు నీటి సంపులో పడ్డాడు. ఆ సమయంలో ఎవరూ గమనించకపోవడంతో మృతి చెందాడు. ఇంటికొచ్చిన బాలుడి తండ్రి రాకేష్ నీటి సంపు దగ్గరికి వెళ్లగా.. అందులో ఆర్యన్ డెడ్ బాడీ కనిపించడంతో కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## లేగ నరసింహారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



దేవరుప్పుల మే 02 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేగ నరసింహారెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడనే విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శుక్రవారం వారి ఇంటికి వెళ్లి నరసింహారెడ్డిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి వెంట టీపీసీసీ సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాపాక సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు కొడకండ్ల ఏఎంసీ చైర్మన్ నల్ల అండాలు మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్ ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ ఎండి రసూల్ నాయకులు రామచంద్ర నాయక్ తోటకూరి పాండుకృష్ణ ఎండి జాకీర్ కాడబోయిన వెంకన్న బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ ఓడపల్లి రవి దావెర అనిల్ జక్కుల గంగరాజు గుగులోతు రాజేందర్ ఎన్.ఎస్.యూ.ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ మండల ముఖ్య నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు గ్రామ కార్యకర్తలు మహిళలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్





గుడూరు మే 2 మేజర్ న్యూస్ (సూర్య): గురువారం రాత్రి గాలి దుమారం తో కూడిన వర్షం కురియడంతో మండలంలోని కొనుగోలు కేంద్రాలలో వడ్లు తడిసాయని సమాచారం మేరకు మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ శుక్రవారం రోజున మండలంలోని కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు దాన్యం ఆరిన వెంటనే త్వరగా కాంటాలు చేసే విధంగా ఏర్పాటు చేయాలని తడిసిన ధాన్యాన్ని కూడా ఆరబెట్టి నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు అలాగే వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పుడు నిర్వాహకులు రైతులకు సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉంచి అది ధాన్యం కుప్పలపై కప్పే విధంగా చూడాలని నిర్వాహకులకు సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అలేఖ్య రెడ్డి , సుస్మిత , మధు , వినయ్, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# గాలి వాన బీభత్సానికి బయ్యారం అతలాకుతలం...







## -136 ఏండ్ల నాటి ముత్యాలమ్మ తల్లి మర్రి చెట్టు నేలకొరిగింది..

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య మే 2.బయ్యారం మండల కేంద్రంలో అర్ధ రాత్రి గాలి, వాన బీభత్సానికి ముత్యాలమ్మ ఆలయం వద్ద 136 సంవత్సరాలుగా వున్న మర్రి చెట్టు వెర్ల తో సహా నేల మట్టమయ్యింది..ఇల్లందు మహబూబాబాద్ ప్రధాన రహదారిపై బారి వృక్షాలు నెలకొరగటం తో గంటల తరబడి వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి. ఇది ఇలా వుండగా 150 నుండి 300 వేగం తో వచ్చిన గాలి, వాన బీభత్సానికి మామిడి, వరి, మొక్కజొన్న రైతులకు అపార నష్టం కలిగింది,జగ్గుతాండ గ్రామ పంచాయతీ పరిధిలో గుర్రం రమేష్,భూక్యా అమ్మి గృహాలు పూర్తిగా దెబ్బ తిన్నాయి.కరెంటు పోల్ లు విరిగి విద్యుత్ స్తంభించింది.ఉరుములు మెరుపులతో, పిడుగులతో భూమి దద్దరిల్లింది.మరికొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలపై, వైర్ల చెట్ల పై పడి విద్యుత్ అంతరాయం ఏర్పడింది.దీనితో రైతులు కల్లాలు ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది.రైతులకు సామాన్య జనం గాలివాన బీభత్సానికి అతలాకుతలం అయ్యారు. మండలంలో రేకుల ఇండ్లు, గుడిసెలు గాలి దుమారానికి నేల వాలినట్లు సమాచారం.ఇల్లందు,మహబూబాబాద్ ప్రధాన రహదారి పై ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.,మండలంలో ప్రాణ,ఆస్తినష్టం పూర్తి సమాచారం తెలియరాలేదు.

## అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

### మండల అధ్యక్షులు ప్రభాకర్



నెల్లికుదురు, మే 2 మేజర్ న్యూస్ (సూర్య)రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్నిపరిరక్షించుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్అన్నారు. శుక్రవారం మండలంలోని జమాతండా,నల్లగుట్టతండా, రాత్తిరామ్ తండా గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం గ్రామ శాఖఅధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాబాబాసాహెబ్ అంబేద్కర్, గాంధీజీ చిత్ర పాటలకుపూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ర్యాలీగా గ్రామపంచాయతీ వరకు చేరుకొనిసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మి రెడ్డి లతో కలిసి ఆయన మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగాన్ని మార్చేకుట్ర బిజెపి చేస్తోందని దీంతో పేద ప్రజల హక్కులకు భంగం కలిగేప్రమాదం ఉందని అందుకే లౌకిక శక్తులన్నీ ఏకమై రాజ్యాంగపరిరక్షణకుజాతీయ కాంగ్రెస్ పార్టీ తో కలిసి ఉద్యమించాలని ప్రజలను కోరారు.దేశంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు సేవ చేసిన ఏకైకపార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఉపాధి హామీ, అటవీ హక్కు చట్టంతోపాటు అనేక ఆర్థిక సంస్కరణలు కాంగ్రెస్ హయాంలోనే జరిగాయన్నారు.దేశ భవిష్యత్తును మార్చే శక్తి కాంగ్రెస్ కు మాత్రమే ఉందన్నారు. అనంతరంర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వలబోజు వెంకటేశ్వర్లు,ఆకుతోట సతీష్, యాకూబ్ నాయక్, జాటోత్ వీరన్న నాయక్, ఇసం పెల్లి వెంకటేష్, ఆయాగ్రామాలనాయకులు హిరు నాయక్, బిక్షపతి, రాజు నాయక్, బానోత్ రమేష్ నాయక్, లక్ష్మిన్ నాయక్, శ్రీను నాయక్, తదితరులున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భీమదేవరపల్లి, మే 02(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ లో 1986-87 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. 38 సంవత్సరాల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గత స్మృతులను నెమరు వేసుకుంటూ సందడి చేశారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు ఉత్సాహంగా గడిపారు. అనంతరం మృతిచెందిన గురువులు, మిత్రులకు శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించారు. ఇందులో అప్పటి విద్యార్థులు చొల్లేటి సదాలక్ష్మి, మారేపల్లి అనిత రాణి, అలిగిరెడ్డి సదాశివరెడ్డి, గుడికందుల ప్రభాకర్, గిరబోయిన కొమురయ్య, చిదురాల శ్రీనివాస్, గంజి రాజమౌళి, మాడుగుల శ్రీనివాస్, అరకాల విక్రమ్ కుమార్, మాడుగుల ప్రభాకర్, సుంచు ఐలయ్య, మాడుగుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# పట్టా భూమిలో మట్టి తోలుకోవాలన్నా... అనుమతులు తప్పని సరి.

**-అక్రమంగా మట్టి తరలించిన వారిపై చర్యలు తప్పక తీసుకుంటాం**

**-బయ్యారం తహశీల్దార్ బి.విజయ**




బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య.,మే 2.మండలంలో అక్రమ మట్టి తోలకాలపై మట్టి దొంగలపై పలు దినపత్రికలలో ఏప్రిల్ నెల 24 నుండి 29 వరకు వరుస కథనాలను అందిస్తున్న విలేకరులతో బయ్యారం తాహశీల్దార్ బి.విజయ శుక్రవారం మాట్లాడుతూ సోలం వారి కుంటలో,మండలంలో ఏ ఇతర కుంటలలో,చెరువులలో రెవిన్యూ భూములలో,రైతు పట్టా భూములకు సంబంధిత శాఖల,అధికారుల అనుమతి లేకుండా మట్టి తరలించడం నేరమని,సోలేం వారి కుంటలో మట్టి తవ్వాకాలు జరిపిన వారికీ ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు.సోలెం వారి కుంట రెవెన్యూ పరిధిలోని 204 సర్వే నెంబర్ లో కలిగి ఉన్నట్లు సర్వేయర్ తో సర్వే చేసినట్లు తెలిపారు.ఆ సర్వే నెంబర్లో చిన్నపాటి కుంట ఉండటంతో దానిని గుర్తించి మండల ఇరిగేషన్ అధికారులకు, మైనింగ్ అధికారులకు పత్రిక కథనాలపై ఎప్పటికప్పుడు సమాచారం అందించామని తెలిపారు.వారిచ్చే సమాచారాన్ని బట్టి సోలెంవారికుంటలో మట్టి తవ్వాకాల జరిపిన వారు ఆ మట్టి ఎక్కడికి తరలించారు.కుంటలో ఎన్ని క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు జరిగింది,అనే దానిని సర్వే చేపట్టి,పరిశీలించి దర్యాప్తు చేపట్టి చట్టపరంగా అక్రమ మట్టి తవ్వకం దారులపై చర్యలు తీసుకొని తగు నివేదికను జిల్లా అధికారులకు పంపించడం జరుగుతుందని వారు తెలిపారు.దీనిపై ఇరిగేషన్ సబ్ డివిజనల్ అధికారి కృష్ణ ను వివరణ కోరగా సోలెం వారి కుంట మా పరిదిలో లేదు.చిన్న కుంట జాతీయ ఉపాధి హామీలో నిర్మాణం జరిగింది.ఈ ప్రాంతం బయ్యారం రెవిన్యూ పరిధిలోనే ఉన్నట్లు సమాచారం.మా పరిదిలో ఉంటే ఎప్పుడో తగు చర్యలు తీసుకునే వాళ్ళం అని అన్నారు.

# ఇలా పంపించి... అలా వెనక్కి తీసుకున్నారు ...







**ఇనుగుర్తి రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న వారం రోజులకే డిప్యూటేషన్ పేరిట వెనక్కి తీసుకున్న అధికారులు.**

**వారం రోజులకే అధికారులను ఇలా బదిలీ చేస్తే ప్రజల సమస్యలు తీరేది ఎలా?**

**బదిలీ విషయంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు.**

**ఇనుగుర్తి మండలం పై ఎందుకింత చిన్నచూపు.**

ఇనుగుర్తి, మే 02, మేజర్ న్యూస్ (సూర్య): పరిపాలన బదిలీలో భాగంగా ఇప్పటికే ఉన్న అత్యవసర పరిస్థితుల మరియు ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ కార్యక్రమాల అమలు దృష్ట్యా మహబూబాబాద్ జిల్లాలోని 8 మండలాల్లో విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ లకు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లకు మరియు సీనియర్ సహాయకులకు స్థానచలనం కలిగిస్తూ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఏప్రిల్ 20 తేదీన రాత్రి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.అందులో భాగంగా ఇనుగుర్తి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా టి.నరేంద్ర రాజు ఏప్రిల్ 22వ తేదీన బాధ్యతలు స్వీకరించారు. ఇలా వచ్చి అలా బాధ్యతలు తీసుకున్న వారం రోజులకే అతన్ని మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సిబ్బంది కొరత కారణముగా మరల తిరిగి అతన్ని డిప్యూటేషన్ పై బదిలీ చేస్తూ మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం.దీంతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు తీసుకున్న వారం రోజులకే బదిలీపై వెళ్లాల్సి వచ్చింది.ఆయన స్థానంలో మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న ఎస్కే బషీర్ ను ఇనుగుర్తి మండల తాహసిల్దార్ కార్యాలయంకు సీనియర్ సహాయకులుగా డిప్యూటేషన్ పై పంపారు.వారం రోజులకే రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను తిరిగి వెనక్కు బదిలీపై తీసుకోవడంతో మండల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.తాహసిల్దార్ కార్యాలయంలో పూర్తిస్థాయి సిబ్బంది నియామకం అవుతున్నారని సంతోష పడేలోగా మండల ప్రజలకు నిరుత్సాహం ఎదురైంది. ఇలా వారం రోజులకే అధికారులను బదిలీ చేస్తే నిపుణత,నైపుణ్యము లేని వారికి మండల భాద్యతలు అప్పగించినట్లయితే పలు సమస్యల పరిష్కారం కోసం నిరంతరము కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలు తీరేది ఎన్నడూ అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.దీన్ని బట్టి చూస్తే అటు రాజకీయ నాయకులు ఇటు అధికారులు ఇనుగుర్తి మండలంపై చిన్న చూపు చూస్తున్నట్టు స్పష్టం అవుతుంది.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మరియు ఉన్నత అధికారులు స్పందించి ఇనుగుర్తి మండల కార్యాలయలలో పూర్తిస్థాయి సిబ్బంది నియామకం అయ్యేలా చొరవ చూపాలని మండల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# గూడూరులో గాలివాన బీభత్సం









### కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వడ్లు

### గాలివానకు లేచిపోయిన ఇండ్ల పైకప్పులు

గూడూరు మే 2 మేజర్ న్యూస్ (సూర్య ) గురువారం రాత్రి కురిసిన గాలివాన బీభత్సానికి మండలంలోని అనేక ఇండ్ల పైకప్పులు లేచిపోయాయి రహదారిపై పెద్ద వృక్షాలు నేలకొరిగాయి మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన వడ్లు నీట మునిగాయి మండలంలోని కొల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గుండెల వెంకటమ్మ భర్త రాములు గురువారం రాత్రి తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో కురిసిన గాలివానకు ఇంటి పైకప్పు లేచి పోవడంతో ఇంటిపై ఉన్న ఇటుకలు తన కాలు పై పడడంతో వెంకటమ్మ కాలు విరిగింది ఆమెను ఆసుపత్రికి తరలించారు రోడ్లపై ఆరబోసిన మొక్కజొన్నలు సైతం తడిసి పోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తమని ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## మేడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



ఆత్మకూరు , మే 02, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జన గణనలో భాగంగా కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసర విజయచందర్ రెడ్డి , పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు మాట్లాడుతూ 60 ఏళ్ల పాలనలో ఏనాడు కాంగ్రెస్ దేశంలో కుల గణన చేపట్టలేదని , జన గణనలో కుల గణనను చేర్చడం ద్వారా ప్రధాని మోదీ ఈ దేశానికి అభినవ అంబేద్కర్‌గా నిలిచారని. శాస్త్రీయ పద్ధతిలో అన్ని కులాల వివరాలు సేకరించి, వారి సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించాలన్న ఉద్దేశంతో కులగణన చేపట్టారన్నారుబిజెపి ప్రభుత్వం కులగణనకు ఎప్పుడూ సానుకూలంగానే ఉంది, శాస్త్రీయమైన కులగణన జరిగితే వెనకబడిన వర్గాలకు ఆర్థిక - సామాజిక లాభాలు అందుతాయని మా నమ్మకం.. బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వారి విజయమని జబ్బలు చరుచుకుంటున్న కాంగ్రెస్ పార్టీ, 6 దశాబ్దాలుగా కులగణన ఎందుకు చేయలేదో చెప్పాలన్నారు. దేశ జనగణన లో భాగంగా కులగణనను చేపట్టి, దాని ఆధారంగా వెనకబడిన వర్గాలకి ఆర్థిక - సామజిక - సంక్షేమ లాభాలు చేకూర్చాలని ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయాన్ని మేమంతా స్వాగతిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ గురజాల శ్రీరామ్ రెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం కిసాన్ మోర్చా ని,వర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి బయ్య పైడి బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత నాయకులు బోల్లెపల్లి రాజు గౌడ్ మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్ రవ్వ శివప్రసాద్ రాచర్ల నరేశ్ భయ్యా శ్రీనివాస్ కుక్కల కుమారస్వామి మాచర్ల స్వామి %౦స%.సర్దార్ బూర దశరథం కోరుకొప్పుల ప్రశాంత్ కుక్కముడి కిరణ్ శానబోయిన రాకేష్ పోగుల యాదగిరి జక్కుల మహేందర్ ఆవుల సాంబయ్య రామారావు తోట మల్లేశం భయ్యా మాలగం బండి శ్రావణ్ కుమార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు సస్పెండ్...



నడి కూడ మే 2 మేజర్ న్యూస్ సూర్య:నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పై ఇటీవల దాడి చేసిన నడి కూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగుర్ల శ్రీనివాస్, వెంకటేష్, లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహల్ రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల చిన్ని ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంతగూటి నాయకుడి పైనే దాడి చేయడం హేయమైన చర్య అని దానిని ఉపేక్షించేది లేదు అని కాంగ్రెస్ గ్రామ కమిటీ తీర్మానం మేరకు వారిద్దరిని సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు జాంక జువ్వ కుమారస్వామి. గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి తలగంప రాజు, కోడెపాక ఐలయ్య, తలగంప రవి, తిప్పర్తి వాసుదేవరెడ్డి, తుమ్మ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో ఉపాధి హామీ కార్మికుల హక్కులను కాపాడుకుందాం




### చుంచు రాజేందర్

### డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.

హసన్‌పర్తి, మే 2, మేజర్ న్యూస్ (సూర్య).ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ను పురస్కరించుకొని ఉపాధి హామీ కార్మికుల హక్కులను కాపాడుకుంటునే ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకుందామని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ కార్మికులకు పిలుపునిచ్చారు.శుక్రవారం హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామంలో మట్టి రోడ్ పనులు చేస్తున్న ఉపాధి హామీ కార్మికులతో పనివద్ద సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ..ఎండకాలం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ కార్మికులకు ఓ ఆర్ ఎస్ కిట్లను పనివద్ద పంపిణి చేశారు. కార్మికుల, కర్షకుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లెబర్ కోడ్ బిల్లులను రద్దు చేసి కార్మికుల హక్కులను కాపాడాలన్నారు. కార్మికుల సంక్షేమం,అభివృద్ధి, రక్షణలను పట్టించుకోకుండా రోజు రోజుకు కొత్త చట్టాలు తీసుకువస్తూ,ఉపాధి హామీ కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తున్నారని అన్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం ను పూర్తిగా తోలగించాలని,ఆధార్ యాప్ లాంటి జీవోలను సృష్టించి ఉపాధి చట్టాన్ని అడుగడుగున కేంద్రం ఉల్లంగిస్తుందని చుంచు రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి హామీ కార్మికులకు పనివద్ద నీటి సరఫరా అందించాలని,వేసవి అలవేన్స్ పెంచాలన్నారు.ఉపాధి హామీ పని ప్రారంభమై ఇరవై యేండ్లు కావస్తున్న ప్రారంభ దశలో ఇచ్చిన పనిముట్లు తప్ప కొత్తగా నేడు ఇచ్చిన దాఖలాలు లేవని కూలీలకు పనిముట్లు అందించాలన్నారు.కొత్త కూలీ కుటుంబాలకు జాబ్ కార్డులు అందించాలన్నారు.ఆర్థిక సంవత్సరంలో వంద రోజుల నుండి రెండు వందల రోజుల పని దినాలను కల్పించాలన్నారు.రోజువారీ వేతనం 600 రూపాయలకు పెంచాలన్నారు.క్షేత్ర సహాయకుల వేతనాలను గత నాలుగు నెలలుగా చెల్లించక పోవడం సరైంది కాదన్నారు. వెంటనే క్షేత్ర సహాయకుల వేతనాలు,ఉపాధి హామీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలోడిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు బౌతు రాధ, నాయకులు బౌతు భాగ్య, దుర్గం సారయ్య,క్షేత్ర సహాయకులు యం.తిరుపతి, ఆశ వర్కర్ మంత్రి రమ పెద్దఎత్తున ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

## వెంకటాపురం లో ఇల్లు లేని నిరుపేదలకు అన్యాయం..

## ఇందిరమ్మ ఇండ్ల లో చేతివాటాన్ని ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ నేతలు..

## ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయాలి. ముష్క దేవేందర్



పరకాల రూరల్ మే 2 మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కాంగ్రెస్ నేతలు చేతివాటాన్ని ప్రదర్శిస్తూ డబ్బులు దండుకుంటూ ఇండ్లు ఉన్న పార్టీ నేతలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ఇల్లు లేని నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి స్పందించి వెంకటాపురం గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ పరకాల మండల మాజీ అధ్యక్షులు ముష్క దేవేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు అసలైన లబ్ధిదారులకు చెందకుండా నిరుపేదలను మోసగిస్తూ కాంగ్రెస్ నాయకులు పెత్తనం చెలాయిస్తూ వారి పార్టీ కార్యకర్తలకు కమిటీ సభ్యులకు మాత్రమే ఇల్లు కేటాయించడం నిరుపేదలకు అన్యాయం చేయడం సిగ్గుచేటుగా ఉందని అన్నారు.

ఇందిరమ్మ ఇల్లు కావాలనే వారి దగ్గర నుండి 30 వేల నుండి 50 వేల వరకు డబ్బులు తీసుకుని ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారి పేర్లు లేకుండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి నచ్చిన అన అర్హుల పేర్లు పెడుతూ ఇష్టానుసారంగా డబ్బులు దండుకుంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ జేబులు నింపుకుంటున్నారని అన్నారు. దీనిని పరకాల రూరల్ భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. గెలిచిన 16 నెలలకే గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అక్రమాలకు పాల్పడితే బిజెపి పార్టీ చూసుకుంటూ ఊరుకోదని ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా వారిని కోరుతున్నాను అని అన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలభిషేకం



తరిగొప్పుల మే 2 మేజర్ న్యూస్ సూర్య జన గణన లో కులగరణ తీసుకోవడం చారిత్రాత్మక విజయమని తరిగొప్పుల మండల బిజెపి అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు శుక్రవారం రోజున మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం జన గణనలో కులగరణ తీసుకోవడం చారిత్రాత్మక విజయం అని ఈ స్పష్టమైన ప్రకటనతో అన్ని రకాల సామాజిక వర్గాలకు రాజకీయంగా ఉపయోగపడుతుందని అదేవిధంగా భారతదేశ పురోగతిలో అన్ని వర్గాల వారికి భాగ్య సామ్యం ఉండడం పట్ల సామాన్యులకు కూడా భాగస్వామ్యం ఉంటుందని వారు తెలిపారు 75 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో కులగణపై స్పష్టమైన ప్రకటన వెలవడంతో దేశ ప్రజలందరూ ఈ విషయాన్ని స్వాగతిస్తున్నారని ఈ గొప్ప నిర్ణయం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో చేపట్టడం చాలా గొప్ప శుభ పరిణామాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏడెల్లి రామ నర్సింహారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి పబ్బుజు రాం బ్రహ్మచారి కొన్ని రాజు తలకుక్క శ్రీనివాస్ జంగ వీరకుమార్ కలకొండ రాజేందర్ బెల్లం రమేష్ మూడవది రవి ముఖ్య శ్రీకాంత్ కనకరాజు రావుల సత్యనారాయణ వివిధ గ్రామాల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో భారత్ వికాస్ పరిషత్ కీలక పాత్ర.






హసన్‌పర్తి, మే 2, మేజర్ న్యూస్ (సూర్య).సమాజాభివృద్ధిలో భారత్ వికాస్ పరిషత్ బివిపి కీలక పాత్ర పోషిస్తుందని బివిపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వివి నాగేందర్ తెలిపారు. భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ సర్వసభ్య సమావేశం హనుమకొండ హంటర్ రోడ్డులోని వేద బాంకట్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ మేరకు బివిపి ఓరుగల్లు శాఖ అధ్యక్షుడు, డాక్టర్ సుధీర్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 21 బివిపి శాఖలు అన్ని వర్గాల ప్రజలకు బహుముఖ సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓరుగల్లు శాఖ గత సంవత్సరంలో పేద రైతులకు పవర్ స్ప్రేయర్ల పంపకం పేద, ఇంజనీరింగ్ విద్యార్థికి 60 వేల రూపాయల విలువగా లాప్టాప్ బహుకరించడం, వికలాంగ యువకుడికి హైదరాబాదులో బివిపి ఆధ్వర్యంలో కృత్రిమ కాలు అమర్చిన వంటి వివిధ కార్యక్రమానిర్వహించడం ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో భారత్ కో జాను కన్వీనర్ పలివెల వివేకానంద ప్రసాద్ అతిథులను, బీవీపీ కార్యవర్గ సభ్యులను ఆహ్వానించగా కార్యదర్శి కే. సత్యనారాయణ కోశాధికారి బి. వెంకటరెడ్డి తమ నివేదికలను సమర్పించారు. అనంతరం 2025-26 సంవత్సరానికి గాను జరిగిన ఎన్నికలలో గత సంవత్సరం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కాగా వీరితో నాగేందర్ ప్రమాణ స్వీకారం చేయించారు. రాబోయే రోజులలో బీవీపీ ఓరుగల్లు శాఖ మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని సమావేశాభివృద్ధికి తోడ్పడాలని కార్యవర్గం నిర్ణయించడం జరిగింది. బీసీ రామారావు ముగింపు ఉపన్యాసంతో అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షునిగా డి సుధీర్ కుమార్ కార్యదర్శి కే. సత్యనారాయణ కోశాధికారిగా బి. వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ చంచల్ అగర్వాల్, గోవిందరాజులు, సహకార దర్శి ఎం సంతోష్ రెడ్డి తో పాటు కన్వీనర్లుగా రామారావు, కమల మనోహర్, వివేకానంద ప్రసాద్ మహిళా కన్వీనర్లుగా రత్న మంజుల, డాక్టర్ ఇందిరాలతో పాటు కార్యవర్గ సభ్యులుగా సి.హెచ. జైపాల్ రెడ్డి, ఎం. దామోదర్ సి.హెచ్. కేశవరెడ్డి, ఎం.కేశవరావు తదితరులు ప్రమాణస్వీకారం చేశారు. తొలుత, పహల్గాంలో పర్యటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ మృతులకు సంతాప సూచకంగా మౌనం పాటించారు.

# భాజపా ఆధ్వర్యంలో ప్రధానికి పాలాభిషేకం

**- కుల గణన నిర్ణయాన్ని స్వాగతించిన భాజపా**

**- మూడవసారి ప్రజలు అధికారం ఇచ్చింది ఇలాంటి నిర్ణయాలతోనే**

**- భాజపా మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్**



కమలాపూర్ మే 02 మేజర్ న్యూస్ సూర్య :- హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోనీ బస్టాండ్ కూడలిలో కమలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం జనగణన లో కుల గణన ను చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా దేశ ప్రజలు బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఎదురుచూస్తున్న కులగణనను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో చేపట్టేందుకు కేంద్రం ముందడుగు వేసిందన్నారు. ఇది దేశ ప్రజల కోసం ప్రత్యేకంగా అణగారిన వర్గాల అభివృద్ధి దిశగా కేంద్రం ముందడుగు వేయడం చాలా శుభ పరిణామం అని పేర్కొన్నారు. కుల గణనతో దేశవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల స్థితిగతులపై స్పష్టమైన అవగాహన కలుగుతుందని తద్వారా ప్రభుత్వ పథకాలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని భావిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు బండి కోటేశ్వర్, తుమ్మ శోభన్ బాబు, కనుకుంట్ల అరవింద్, భూపతి ప్రవీణ్, బుర్ర కుమారస్వామి, పుల్ల అద్భుత రావు, పుస్కూరి అరవింద్, ఇనుగాల రత్నాకర్, మహంకాళి రమేష్, వరికోలు రాజేందర్, చేరిపెల్లి రతన్ కుమార్, మహేందర్, అకినపెల్లి రవీందర్, పబ్బు సుభాష్, శనిగరపు సంపత్, పుల్ల సంజీవ్, గుర్రం సురేష్, ఆనందం, ఒస్కుల రత్నం, మొగిలి, చిట్టి సుందరయ్య, మేడిపల్లి రాజు,బుర్ర కుమారస్వామి, బుర్ర కరుణాకర్, రావుల ఆకాష్, దేశిని రజనీకాంత్, నాసానీ రాజు, నద్దునురి ప్రసాద్, సముద్రాల మొగిలి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి..

### మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు..



నడికుడ మే 2 మేజర్ న్యూస్ సూర్య:నడికూడ మండల కేంద్రంలో గ్రామ అభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారిని ఆదుకోవాలని నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు. పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో గత ప్రభుత్వం ప్రజల సౌలభ్యం కోసం 33 జిల్లాలను ఏర్పాటు చేయగా పరకాల నియోజకవర్గంలో నూతన మండలం గా నడికూడ మండలాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.మండల కేంద్రానికి 14 గ్రామ పంచాయతీల ప్రజలు రాక పోకలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి డబుల్ రోడ్డు మంజూరు చేశారు. నడికుడ గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్ల బాధితులు రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోవడం జరిగింది. ఇండ్లు కోల్పోయిన బాధితులకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి 66 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. వీరిలో పది మంది ఇండ్లు కట్టుకున్న వారికి డబ్బులు కూడా మంజూరయ్యాయి. మిగతా 55 ఇండ్లు ఆర్థిక పరిస్థితుల వల్ల నిర్మించలేదు. ఇండ్లు నిర్మించుకునే సమయంలో ఎలక్షన్ కోడ్ రావడంతో బిల్లులు మంజూరు కాలేదు. దీనితో ప్రభుత్వం మారడం వల్ల వాటిని నిలిపివేశారు. ఇండ్లు కోల్పోయిన బాధితులు అద్దె ఇండ్లలో తలదాచు కుంటున్నారు. మండల అభివృద్ధికి సహకరించి ఇండ్లు కోల్పోయిన బాధితు లకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అండగా ఉండి, వెంటనే స్పందించి ఇందిరమ్మ ఇండ్లలో మొదటి విడత ఇండ్లు మంజూరు చేసి వారిని ఆదు కోవాలని..తాజా మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కోరుతున్నారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీ త్రిదండి రామానుజార్యుల తిరునక్షత్రం ....



మహబూబాబాద్ మే 2 మేజర్ న్యూస్ (సూర్య)శ్రీ త్రిదండి రామానుజాచార్యుల తిరునక్షత్రం కార్యక్రమాన్ని మానుకోట లోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి విగ్రహానికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, పూజాది కార్యక్రమాలు శాస్త్రోక్తంగా చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు విసనకర్రలు, పూలు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమణయ్య, చాపల ఉషాబాపురెడ్డి, పులి యాదమ్మ, పరకాల పద్మ, మల్లం సువర్ణ, సింగం చంద్రకళ, కైరంకొండ లలిత, మొగిలి ప్రసాద్ రెడ్డి, కొల్లూరు రవికుమార్, సింగం మనోహర్, పరకాల ఉపేందర్ రెడ్డి, బవిరిశెట్టి శ్రీనివాస్, మేక ప్రవీణ్ రెడ్డి, జూలకంటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# కుల గణనతో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం





### -మండల కేంద్రం లో మోడీ కి పాలాభిషేకం.

### -మండల బిజెపి అధ్యక్షుడు నాయం శ్రీనివాస్

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య.మే 2.స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి 1956 లో కుల గణన చేసి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలో లేకపోయేసరికి కులగణన గుర్తుకొచ్చిందని బయ్యారం మండల బిజెపి అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో మోడీ ప్రభుత్వం బీసీల పక్షాన ఉన్నదని, ప్రజల పక్షాన ఉండేందుకు కుల గణన సహాయ పడుతుందని,ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నదని కొనియాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన అంటూ స్పష్టమైన కులగణనను చేయలేదని కొన్ని కులాలను బీసీలను కలిపి బీసీలు గా అభివర్ణించారని దుయ్యబట్టారు.ఈ సందర్భంగా మోడీ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం నిర్వహించి కులగణన పారదర్శకతతో చేసి పరిపాలన అందరికీ అందే విధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శ్రీనివాస్,నరేష్, మల్లేష్,ఉపేంద్ర,దాసరి క్రాంతి,కృష్ణ,కొరియాల చంద్రయ్య,ఈసం రామ్మూర్తి,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కొత్త గూడ మండల కేంద్రంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



### కుల గణన తో అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం.

### మండల బిజెపి అధ్యక్షుడు యాదగిరి మురళి.

కొత్తగూడ మే 02 (మేజర్ న్యూస్ ( సూర్య)కొత్తగూడ మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి కొత్తగూడ బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం చేశారు. అనంతరం మండల అధ్యక్షుడు యాదగిరి మురళి మాట్లాడుతూ కేంద్రం లో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం జనగణనతో పాటు కులగనను కూడా చేపట్టడానికి కేంద్ర క్యాబినెట్ నిర్ణయించిన నేపథ్యంలో కొత్తగూడ భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తుందని అన్నారు అంతే కాకుండా ఈ కులగణను శాస్త్రీయంగానిర్వహించబోతున్నట్లు ప్రధాని మోడీ తెలపడం శుభపరిణామం అనీ, ఈ కులగణ న అణగారిన వర్గాలకు ఎంతో దోహదపడుతుందని వారి యొక్క అభివృద్ధికి బంగారు బాటలు వేస్తుందని కొనియాడారు అంతేకాకుండా రాష్ట్రంలోనీ కాంగ్రెస్ నాయకులు తెలంగాణను చూసే మోడీ కులగలను నిర్వహిస్తున్నాడని అనడం వారి యొక్క అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు ఈ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సర్వేలు వారి నాయకులు, ప్రజాప్రతినిధులే విమర్శించి ఆ పత్రాలను కాలబెట్టిన వైనాన్ని గుర్తు చేశారు, కేంద్రం నిర్వహించే ఈ జనగణన ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వయించిన సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడక అని తెలబోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు తోటకూరి మధు, బోనాల ప్రవీణ్ చారి, బోడ నవీన్ నాయక్, వాసం సారయ్య, మామిడి యకయ్య, గంగాపురం భిక్షపతి, హరిలాల్, సిరబోయిన యకయ్యా, అనిల్, వజ్జా రవి తదితరలు పాల్గొన్నారు.

# బిజెపితోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి

### సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్



భీమదేవరపల్లి, మే 02(మేజర్ న్యూస్ సూర్య):బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యపడుతుందని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముల్కనూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీలకు రాబోయే జనగణనతో పాటు కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో పాటు ఎస్సీ, ఎస్టీ లకు మరింత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.జనాభా లెక్కలలో కులగణన చేర్చాలని తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ప్రయోజనాలు కలగబోతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీ రామోజు శ్రీనివాస్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

### జంగ మౌనిక ,జంగ నవ్వలత ముదిరాజ్ లకు నివాళులు అర్పించిన మెపా తెలంగాణ.

### పిల్లల,క్రమశిక్షణలోతల్లితండ్రుల పాత్రే ముఖ్యం.

### మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ బుల్లెట్ వెంకన్న ముదిరాజ్.



కొత్తగూడ మే 02 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండలం,లోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన జంగ మౌనిక, జంగ నవ్య లత లు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న ఎం ఈ పి ఎ మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్,ప్రొఫెషనల్స్అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, మహబూబాబాద్ జిల్లా నాయకులు, కొత్తగూడ మెపా మండల నాయకులు అల్లాడి రాజు ఆధ్వర్యంలో లక్ష్మీపురం గ్రామానికి వెళ్లి దశదినకర్మ సందర్భంగా నవ్యలత,మౌనిక ల చిత్రపటాలకుపూలమాలలు అర్పించి తల్లి తండ్రులు ఎల్లయ్య బి రాధిక సంపత్ బిఎలేంద్ర లను ఓదార్చారు. అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ పిల్లలు చదువుకునే క్రమంలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమని జంగా మౌనిక, నవ్వలత ల మృతికి చింతిస్తూ,ఎదిగే పిల్లను కోల్పోయిన తల్లితండ్రుల బాధ తట్టుకోలేనిదని వారిని ఓదార్చారు.అనంతరం ముదిరాజ్ రాష్ట్ర నాయకులు బుల్లెట్ వెంకన్న ముదిరాజ్ మాట్లాడుతూ,ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ లో ముదిరాజుల ఐక్యత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మౌనిక నవ్యల మృతి తీరని లోటని పిల్లను తన ప్రతి తల్లిదండ్రులను గమనిస్తూ ఉండాలని వేడుకున్నారు.అనంతరం మెపా కొత్తగూడ మండల నాయకులు అల్లాడి రాజు ముదిరాజ్ మాట్లాడుతూ రానున్న కాలంలో పిల్లలకు విద్యా ఉద్యోగ అవకాశాలపై కొత్తగూడ,మండల పరిధిలోని ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అందుకు మండలంలోని ముదిరాజ్ లుఅందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల మెపా నాయకులు అల్లాడి రాజు, రాష్ట్ర నాయకులు బుల్లెట్ వెంకన్న ( నేతి వెంకన్న), నేతి లలిత, మెపా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దుండి అశోక్, ప్రధాన కార్యదర్శి జెట్టి వెంకన్న, బోయినీ సుధాకర్, జంగ సదానందం,జంగ మోహన్,బోనగిరి బిక్షం, చింతకాయల నర్సయ్య, జంగ రామస్వామి, మురళి,గొర్రె వంశీ,ముత్యం శివ లతో పాటి కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### రైతు పండించిన పంటకు దళారులు అవసరం లేదు - సొసైటీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి



ఆత్మకూరు , మే 02, మేజర్ న్యూస్ (సూర్య ):రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని పెంచికలపేట సొసైటీ చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నీరుకుళ్ళ హౌజుబుజుర్గ్ గ్రామాలలో సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజ సొసైటీల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ పోతరాజు రాజు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ ,నోడల్ అధికారి రాణి శ్రీలక్ష్మి ఏఒ యాదగిరి, ఏఈఓ స్టెల్లా, సొసైటీ డైరెక్టర్లు, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్, మాజీ ఎంపిటిసి పరికరాల వాసు, సమన్వయ సమితి సభ్యులు ఎనకతల రవీందర్, కాంగ్రెస్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఉడుత రాజేందర్, పెద్దాపూర్ సొసైటీ వైస్ చైర్మన్ అంబటి రాజస్వామి, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మార్కెట్ డైరెక్టర్లు రైతులు , సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు

# 24 సంవత్సరాల లో ఇదే తొలిసారి





### 'పది' లో వంద శాతం...ఇది అడవిబిడ్డల ప్రభంజనం. కొత్తగూడ మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ.

కొత్తగూడ మే 02 (మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఏజెన్సీ మండలంలో ఇటీవల విడుదలైన "పది" వార్షిక ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణతను నమోదు చేసుకొని జిల్లాలో కొత్తగూడ మండలం మంచి పేరునుసంపాదించింది. అని మండల విద్యాశాఖ అధికారి, గుమ్మడి లక్ష్మీనారాయణ అన్నారు.కొత్తగూడ మండలానికి ఆదివాసీ, గిరిజన విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్న గిరిజన మండలంగా పేరు ఉంది జిల్లా విద్యాశాఖ ఆదేశాలను పాటించి మునుపెన్నడు లేని ఉత్తీర్ణతను మండలం సొంతం చేసుకొంది. మండలంలో మొత్తం 09 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 04 జిల్లా పరిషత్ పాఠశాలలు, 03 గిరిజన ఆశ్రమ పాఠశాలలు, ఒకటి గిరిజన బాలికల గురుకులం, మరొకటి కస్తూరిబా గాంధీ బాలికా పాఠశాల. అన్ని యాజమాన్యాలలో చదివే 238 మంది విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం 24 ఏళ్ళల్లో ఇదే తొలిసారి కావటం విశేషం. వంద శాతం లక్ష్యంగాకృషిచేసినఉపాధ్యాయుల కల, విద్యార్థుల శ్రమ నెరవేరింది. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, కొత్తగా వచ్చిన జిల్లా విద్యాశాఖ అధికారి అంద్రు రవిందర్ రెడ్డి ఆదేశానుసారం పది విద్యార్థులకు పాఠశాలల వారీగా రోజు ప్రత్యేక తరగతులు నిర్వహించడం, ఆ సమయంలో దాతల సహకారంతో విద్యార్థులకు స్నాక్స్, ఫలహారాలు అందిం చడం జరిగింది. మండల విద్యా శాఖ అధికారి ఇక్కడి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ.దృష్టి సారించారు. స్వచ్ఛంద సంస్థలు మేము సైతం అంటూ జిల్లా పరిషత్ ఉన్నత, గురుకుల మరియు కస్తూరిబా పాఠశాలలకు స్టడీ మెటీరియల్ అందించారు. కొత్తగూడ ఎస్ ఐ పి కుశ కుమార్ కూడా మండలంలోని పది విద్యార్థులు అందరికీ ప్యాడ్స్,పెన్నులు ఉచితంగా అందించారు. ఇలా అందరి సహకారంతో, సమిష్టి కృషి తో ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేసి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధచూపించారు.విద్యార్థులను ప్రతి రోజు సాధనచేయించారు.





**"ఇక్కడ అమ్మాయిలే టాపర్"..!**

మండలంలో అమ్మాయిలే పైచేయి గా నిలవడం విశేషం. మండలంలో 30 మంది అమ్మాయిలే 500 మార్కుల పైన సాధించి ముందంజలో ఉన్నారు. 500 మార్కులు సాధించిన వారు మొత్తం 45 మంది ఉండగా వారిలో టాప్-"10 "లో నిలిచిన కొందరి పేర్లు ఎం ఈ వో వెల్లడించారు.

1. ఎన్. రుద్రమ్మ - 552 (టి.జి.యు.ఆర్.జె.సి- కొత్తగూడ)2. బి. లిఖిత - 549 (టి.జి.యు.ఆర్.జె.సి- కొత్తగూడ)3. ఎస్. అజయ్- 547 (ఎం ఎస్ ఎస్- కొత్తగూడ) 4. జె. మధుప్రియ - 544 (టి.జి.యు.ఆర్.జె.సి- కొత్తగూడ)5. బి. మేఘన -540 (టి.జి.యు.ఆర్.జె.సి- కొత్తగూడ)6. ఈ. పావని- 537 (టి.జి.యు.ఆర్.జె.సి- కొత్తగూడ) 7. జి. రాఘవి -531 ( కె.జి.బి.వి - కొత్తగూడ) కె. భాను శ్రీ -531 ( కె.జి.బి.వి - కొత్తగూడ) 8. కె. సాహిత్య-529( జడ్పీహెచ్ఎస్- పొగుళ్లపల్లి ఎస్. గీత- 529(టి.జి.యు.ఆర్.జె.సి- కొత్తగూడ) 9. వి. గ్రేసియా - 527(టి.జి.యు.ఆర్.జె.సి- కొత్తగూడ) 10. బి. సుమశ్రీ - 524(టి.జి.యు.ఆర్.జె.సి- కొత్తగూడ)ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎం ఈ వో లక్ష్మీనారాయణ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే వీరి ఉత్తీర్ణతకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులకు, విషయ బోధకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దశదినకర్మకు హాజరై ఆర్థిక సాయం అందించిన కొత్తగూడ బి ఆర్ఎస్ పార్టీ మండల నాయకులు



కొత్తగూడ మే 02 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండలంలోని దుర్గారం గ్రామంలో మరణించినటువంటి జంగా మౌనిక జంగా నవ్య లత ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలని పరామర్శించి వారి కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసనిస్తూ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి ఆదేశానుసారం కొత్త గూడ బిఆర్ఎస్ మండల పార్టీ ఆ కుటుంబాలని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి యాభై మూడు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగుడ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మన బోయిన వేణు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి,మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్ బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఢిల్లీ మోహన్ రావు గజ్జి కొమురెల్లి బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ గూగులోత్ సురేష్. భూపతి తిరుపతి. ఏటుకూరి శ్రీను. అజ్మీరా రమేష్ బొల్లు రవి తక్కెళ్లపల్లి రవీందర్ రావు కాసర్ల సాంబయ్య బోళ్ల అనిల్ గజ్జి సాయి ఎంపీటీసీ లింగన్న బోడదేవ్ సింగ్ బండి శివ ఫుల్సమ్ రమేష్ బిరెల్లి శ్రీధర్ జల్లి మురళి కడబోయిన యాకయ్య గూడెల్లి మల్లయ్య అనిల్ రెడ్డి బోడ రవి పత్తిపాక వెంకన్న చారి దుర్గారం గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ పరమేష్ గ్రామ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న చారిత్రాత్మక కుల గణన నిర్ణయానికి భారతీయ జనతా పార్టీ పాలాభిషేక కార్యక్రమం



హసన్‌పర్తి, మే 2, మేజర్ న్యూస్ (సూర్). హసన్పర్తి మండల కేంద్రంలో శుక్రవారం భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు తీసుకున్న కుల గణన నిర్ణయం చరిత్ర ఆత్మకమైంది వారికి కృతజ్ఞతలు తెలుపుతూ హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీ కొండేటి శ్రీధర్ గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ గారు హాజరై, కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. మోడీ ప్రభుత్వ నిర్ణయం వల్ల సామాజిక న్యాయం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని బూటకపు మాటలు మానుకోవాలని వారు హెచ్చరించారు. అన్ని సామాజిక వర్గాలకు సమాన న్యాయం జరుగుతుంది అని వారికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ నాయకులతో పాలాభిషేకం చేశారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, రైల్వే బోర్డు మెంబర్స్ దాసరి రాజు, మేకల హరిశంకర్, తాళ్ల శ్యామ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడు సుమన్, చకిలం రాజేశ్వరరావు, పెద్దమ్మ శ్రీనివాస్, దాట్ల సునీల్, శీలం బిక్షపతి, రామిశెట్టి అశోక్, రఘుపాల్ రెడ్డి, రవీందర్ జనగం, పట్టాభిరెడ్డి, కుక్కల జ్ఞానేశ్వర్, తిరుపతి రెడ్డి, కందుకూరి శ్రీకాంత్, కోయడ రాజు పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## జంగా మౌనిక , జంగా నవ్యలత వారి దశదిన కర్మ కు హాజరై ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు.





కొత్తగూడ మే 02 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండలంలోని దుర్గారం కు చెందిన జంగా సంపత్ జంగా ఎల్లయ్య వారి కుమార్తెలు ఇటీవలె పెగడపల్లి - కొత్తపల్లి మధ్యలో ద్విచక్ర వాహనంపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగతివిదితమేతెలంగాణ,రాష్ట్రమంత్రివర్యులు సీతక్క వారి సూచనల మేరకు శుక్రవారం రోజున దుర్గారంలో విద్యార్థినిల దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిన్నారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి,( యాబై వేల రూపాయలు ) ఆర్థిక సాయం అందించారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, సుంకరబోయిన మొగిలి కొత్తగూడ బ్లాక్ అద్యక్షులు.మాజీ జడ్పిటిసి పులుసం పుష్పలత శ్రీనివాస్ . బానోతు విజయ రూప్సింగ్ మాజీ ఎంపీపీ.జాడి వెంకటేశ్వర్లు గంగారం మండల అధ్యక్షులు కాడబోయిన జంపయ్య మాజీ వైస్ ఎంపీపీ. కాంగ్రెస్ పార్టీ సీనియర్ మాజీ సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి సురేందర్.ఇరుప రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి వల్లపు రంజిత్ జిల్లా నాయకులు.నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్‌నాయకులు సోలేం వెంకన్న మండల నాయకులుకే ఉపేంద్ర చారి మండల బ్లాక్ నాయక్. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పద్మశాలి మండల కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం





## హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యన్న పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపు

శాయంపేట, మే 2, మేజర్ న్యూస్ సూర్య : పద్మశాలి మండల కమిటీ ఎన్నిక ఇటీవల జరగడంతో ప్రమాణ స్వీకరోత్సవాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్ వి కే ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో పాటు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ హాజరై నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు.ముందుగా పద్మశాలి సంఘ మండల అధ్యక్షుడు సామల మధుసూదన్ చే ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులకు సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని, రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పద్మశాలీల సంక్షేమానికి పెద్ద వేస్తోందని అన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో భాగంగా తెలంగాణ కోసం జరిగిన తొలి మలిదశ పోరాటాల్లో పద్మశాలి కుటుంబ సభ్యులు కీలక పాత్ర పోషించడం తోపాటు త్యాగాలు చేశారన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన త్యాగం మహోన్నతమైనదని, కొండ లక్ష్మణ్ బాపూజీ ప్రత్యేక తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా తెలియజేశారు. మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాపోలు వీర మోహన్ అధ్యక్షులు చేనేత ఐక్యవేదిక హైదరాబాద్, కొండ పద్మ అధ్యక్షులు టిఆర్ పిఎస్ మహిళా విభాగం, ఈగ మల్లేశం అఖిలభారత పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు, బూర మల్లేశం టిఆర్ పిఎస్ గౌరవ అధ్యక్షులు, వేముల బాలరాజు, అప్పం శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి, కోశాధికారి బింగి నవీన్, కార్యాలయ కార్యదర్శి గంజి శ్రీనివాస్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు చందా మల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల వెంకన్న, మచ్చ సుధాకర్ రావు, ముఖ్య సలహాదారు, కార్మిక మినిమం వేజెస్ అడ్వైజరి కమిటీ మెంబర్ బాసని చంద్రప్రకాష్, అసోసియేటెడ్ అధ్యక్షులు శివశంకర్, యువజన విభాగ అధ్యక్షులు గంధమల రాజు, జిహెచ్ఎంసి కన్వీనర్ కాశి కంటి మల్లేశం, రాష్ట్ర నాయకులు బాల్నే సర్వేషం, గడ్డం కేశవమూర్తి, మండల గౌరవ అధ్యక్షులు వావిలాల వేణుగోపాల ప్రసాద్, ఉపాధ్యక్షులు బాసర చంద్రమౌళి, గుర్రం అశోక్, సహాయ కార్యదర్శి బాసని సదాశివుడు, వెంకటపతి, రాజు, లక్ష్మీనారాయణ, చంద్ర మౌళి, బూర ఈశ్వరయ్య, పల్నాటి జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ





## - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల మే 02 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కోలుకొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు జడల బిక్షపతి మాచర్ల ప్రవీణ్ నాయిని ఐలమ్మ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం బాధిత కుటుంబాలను వేరువేరుగా సందర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబాలు అధైర్య పడవద్దు అని ధైర్యంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు బోనగిరి యాకస్వామి ఎండి కాశీమ్ గనుపాక ఎల్లేష్ చింత నరేష్ నలుగూరి పరుశురాములు పాము మోహన్ భాషంపల్లి రమేష్ గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



పెద్దవంగర, మే 2, (సూర్య న్యూస్)పెద్దవంగర మండలంలోని పోచంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కనుకుంట్ల వెంకన్న తల్లి నరసమ్మ (57) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ నరసమ్మ భౌతికాయానికి పూలమాలవేసి, నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, మార్కెట్ డైరెక్టర్ మన్మోహన్ రెడ్డి, ముత్యాల పూర్ణచందర్, మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సతీష్, మండల యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ, సీనియర్ నాయకులు పన్నీరు వేణు, రసాల కొమురయ్య, రాంబాబు, ఉప్పలయ్య, కుమారస్వామి, నరేష్ తదితరులు ఉన్నారు.

## అకాల వర్షం.. అపార నష్టం...

**- కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దయిన ధాన్యం**

**- లారీల కొరత కారణంగా పేరుకపోయిన ధాన్యం రాశులు**

**- ఆందోళనలో పలు గ్రామాల అన్నదాతలు**



మరిపెడ,మే 02,మేజర్ న్యూస్(సూర్య):శుక్రవారం తెల్లవారుజామున కురిసిన అకాల భారీ వర్షానికి అపార నష్టం వాటిల్లింది. మండలంలో ఏర్పాటుచేసిన ఐకెపి,పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి.లారీల కొరత కారణంగా కొనుగోలు కేంద్రాలలో పెద్ద ఎత్తున ధాన్యం రాశులు పేరుకుపోయాయి.కాంటా పెట్టిన వందలాది ధాన్యం బస్తాలు సైతం తడిసిపోయాయి.ఆరు కాలం కష్టపడి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి కుప్పనూర్చి తీర అమ్ముకునే సమయంలో దాన్యం తడిసిపోవడంతో బాధిత రైతులు కన్నీటి పర్యాంతం అవుతున్నారు. మండలంలోని వీరారం గ్రామంలో పలువురు రైతులు గత నెల 13వ తారీకున కొనుగోలు కేంద్రానికి దాన్యం తీసుకొచ్చారు.మార్చరైజ్ రావడం లేదని కొద్ది రోజులు, తూకం వేయడానికి బస్తాలు లేవని మరికొద్ది రోజులు,వీర ధాన్యంతోకం పెట్టినాక గత వారం రోజులుగా లారీలు రావడంలో ఆలస్యమైంది. దీంతో తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి ధాన్యం రాశులతో పాటు తూకం వేసిన బస్తాలన్నీ కూడా తడిసిపోయానే రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంటను అమ్ముకోవాలన్న ఆత్రుతతో సుమారు 20 రోజులుగా పడిగాపుల కాస్తున్నామన్నారు. అయినప్పటికీ సంబంధించిన అధికారుల అలసత్వం, నిర్వాహకుల నిర్లక్ష్యం తోడై కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసి పోవడానికి కారణమైందని రైతులు ఆరోపించారు.ధాన్యం తడిసిన రైతులు కొనుగోలు కేంద్రంలోని ఆందోళనకు దిగారు.ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి రోజుకు రెండు లారీల చొప్పున ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి కేటాయించాలని,లేనియెడల అకాలంగా కురిసే భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలయ్యే పరిస్థితి దాపురించిందని పలువురు రైతులు తమ గోడును విలేకరుల ఎదుట వెల్లబోసుకుంటున్నారు.

# భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్ర



**భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత**

**జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ నినాదంతో యాత్ర**

**- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

దేవరుప్పుల మే 02 మేజర్ న్యూస్ (సూర్య):భారత రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. జైబాపు, జైభీం, జైసంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు శుక్రవారం దేవరుప్పుల మండలంలోని రామరాజుపల్లి గ్రామంలో బాపూజీ అంబేద్కర్ భారత రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు ఎమ్మెల్యే పూలమాలవేసి రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేసి యాత్రను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ముప్పు తెచ్చే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు రిజర్వేషన్లకు ముప్పు వాటిల్లే విధంగా ఉన్నాయన్నారు. కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవడమే బీజేపీ విధానమన్నారు. ప్రజాస్వామ్య దేశంగా పేరుగాంచిన భారతదేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. కేంద్రం కుట్రలను ప్రజలకు వివరించేందుకు రాహుల్‌గాంధీ గ్రామ గ్రామాన పాదయాత్ర చేపట్టాలని నిర్దేశించారని చెప్పారు. గాంధీ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందని దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములై రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగం అని దాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాపాక సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు కొడకండ్ల ఏఎంసీ చైర్మన్ నల్ల అండాలు మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్ ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ ఎండి రసూల్ నాయకులు రామచంద్ర నాయక్ తోటకూరి పాండుకృష్ణ ఎండి జాకీర్ కాడబోయిన వెంకన్న బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ ఓడపల్లి రవి దావెర అనిల్ జక్కుల గంగరాజు గుగులోతు రాజేందర్ ఎన్.ఎస్.యూ.ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ మండల ముఖ్య నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు గ్రామ కార్యకర్తలు మహిళలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి బీభత్సానికి అతలాకుతలం .

**-గాలి దుమరానికి నేలరాలిన మామిడి.**

**-అకాల వర్షానికి తడిసిన ధాన్యం .**

డోర్నకల్ మే 2,మేజర్ న్యూస్ (సూర్య ):ప్రకృతి బీభత్సానికి డోర్నకల్ నియోజకవర్గం అతలాకుతలమయింది. గురువారం రాత్రి నియోజకవర్గ వ్యాప్తంగా భారీ గాలి దుమారం తో కురిసిన వాన ప్రజలను ఇబ్బందుల్లో పడేసింది. నియోజకవర్గ కేంద్రంతో పాటు కురవి సీరోల్, మరిపెడ, చిన్నగూడూర్, మండలాల పలుగ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. పలు చోట్ల చెట్లు నేలకూలాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కురవిఖమ్మం ప్రధాన రహదారి పై ఈదురుగాలులకు చెట్లు నేల కూలి రోడ్డు మీద పడటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. ఈదురుగాలులకు చెట్లు నేలకొరిగి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు చోట్ల విద్యుత్ లైన్లపై చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. దాంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ సిబ్బంది లైన్లపై పడ్డ చెట్లకొమ్మలను తొలగించి, విద్యుత్ పునరుద్ధరణకు అధికారులు చర్యలు తీసుకున్నారు.

**-లేచిన పైకప్పులు. ధ్వంసమైన ఇళ్ళు.**

ఉమ్మడి కురవి మండలం లో గురువారం రాత్రి అకాల వర్షం, గాలి దుమారానికి పలు గ్రామాల్లో ఇండ్ల పైకప్పులు లేచిపోయాయి. కురవి మండలంలోని హరిదాసు తండ గ్రామపంచాయతీలోని
హరియతండకు చెందిన మాలోతు శ్రీధర్, జరుపుల హున్ని, బానోతు నరేష్ లకు చెందిన ఇండ్లు పూర్తిగా ధ్వంసమైనాయి. మోదుగులగూడెం గ్రామ పంచాయతీకి చెందిన అయిలి శారద వృద్ధురాలు అయిన తన తల్లి తో రాత్రి వచ్చిన గాలి దుమారానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇంటి పైకప్పుల తో సహా లేచిపోయి పక్కకు పడడంతో తప్పిన పెను ప్రమాదం తప్పింది. వెంటనే మేల్కొన్న తల్లీ కూతుర్లు ఏం చేయాలో దిక్కుతోచగా పక్కింట్లో తలదాచుకున్నారు. గాలి దుమారం తో ఇల్లు కూలిపోయిందని, ప్రజాప్రతినిధులు అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వచ్చిన గాలి దుమారానికి, పలు గ్రామాల్లో ఇండ్ల పై కప్పులు ధ్వంసం అయ్యాయి. విద్యుత్ వైర్లు తెగిపోయాయి.

-ప్రకృతి కన్నెర్ర. పెట్టుబడి వర్షార్పణం.

-అన్నదాత అతలాకుతలం.

**గాలి దుమారం అకాల వర్షాలకు నేలరాలిన మామిడి వందలాది ఎకరాల్లో పంట నష్టం -**

:ప్రకృతి కన్నెర్ర చేయడం తో రైతులు పెట్టిన పెట్టుబడి వర్షార్పణమై అన్నదాతలు ఆగమాగం అయ్యారు.

అకాలవర్షం ఉమ్మడి కురవి మండలం ను అతలాకుతలం చేసింది. అకస్మాత్తుగా ఈదురుగాలలు, ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షానికి చేతికొచ్చే పంట నేలమట్టమై నట్టేట ముంచిందని మామిడి రైతులు వాపోతుతున్నారు. సాధారణంగా మే నెలలో మామిడి కాయలకు మంచి ధర వస్తుందన్న రైతులు ఈదురుగాలలు, గాలి దూమారానికి చేతికి వచ్చిన పంట నేలరాలి తీవ్రంగా నష్టపోయామని మామిడి రైతులు చెబుతున్నారు. వాటిని



మార్కెట్‌లో విక్రయించినా ధరలు తక్కువగా వస్తాయని వాపోతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టిన పెట్టుబడి దక్కేలా లేదని రైతులు వాపోతున్నారు.ప్రభుత్వమే తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

-తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఆత్మ కమిటీ చైర్మన్ నల్లుసుధాకర్ రెడ్డి

నియోజకవర్గ వ్యాప్తంగా కురవి అయ్యగారిపల్లి మరిపెడ మండలం, అబ్బాయి పాలెం, డోర్నకల్ మండలాల్లోని పలు గ్రామాల్లో అకాల వర్షానికి కళ్లాల్లో, మిర్చి, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిముద్దయింది. శుక్రవారం మండలం లో పలుచోట్ల పర్యటించిన మరిపెడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అకాలవర్షంతో జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని రైతులకు హామీ ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.

**-అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి.**

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు. నల్లపు సుధాకర్, మల్లెడి కోటయ్య .**

అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొని వారికి నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు నల్లపు సుధాకర్ ,సి పి ఎం మండల కార్యదర్శి మల్లెడి కోటయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం కొరవి మండలం లోని బలపాల, రాజోలు, కురవి గ్రామాల్లో పర్యటించి రైతాంగాన్ని పరామర్శించారు.

**అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి.**

**బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి నాయక్.**

అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి నాయక్ అన్నారు. గురువారం రాత్రి వచ్చిన విపరీతమైన గాలి దుమారం, వర్షానికి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో అనేక ఇండ్లకు పై కప్పులు,గోడలు,కరెంట్ స్తంభాలు,భారీ చెట్లు పడి తీవ్రంగా నష్టం జరిగిందని అయన అన్నారు .సంబంధించిన అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి దానికి సంబంధించిన రిపోర్టును కలెక్టర్ కు,ప్రభుత్వం కు అందించి నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలనికోరారు.